www.trinetnews.com

# తెలంగాణ ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 69 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు సోమవారం అక్టోబర్ 12, 2026 పేజీలు:12 వెల.10/-

## వివేకా హత్య కేసు.. శివశంకర్‌రెడ్డికి ఈడీ నోటీసులు

హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో ఏ5 నిందితుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. హత్యకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ఆరా తీయనుంది. సీబీఐ దర్యాప్తు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో విచారణ చేపట్టనుంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టిపెట్టింది. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసులో సోమవారం శివశంకర్‌రెడ్డి విచారణకు హాజరుకానున్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న సునీల్ యాదవ్, ఎర్ర గంగిరెడ్డి, దస్తగిరి పాత్రపై గతంలో ఈడీ విచారణ చేపట్టింది. ఈ నెల 14న కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిని కూడా ఈడీ ప్రశ్నించనుంది.

2లో





# గోవా డ్రగ్స్‌కు అడ్డా: సీఎం రేవంత్

- డ్రగ్ డీలర్లంతా గోవాలోనే ఉన్నారు!
- హైదరాబాద్‌కు డ్రగ్స్ గోవా నుంచే వస్తున్నాయని వ్యాఖ్య
- తెలంగాణలో డ్రగ్స్ కట్టడికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం
- గోవాలో డ్రగ్స్ నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్న
- బీజేపీ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి విమర్శలు
- గోవా పర్యావరణాన్ని, ప్రజా ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని ఆరోపణ
- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా

పనాజి: గోవా రాష్ట్రం డ్రగ్స్ కు అడ్డాగా మారిందని.. డ్రగ్ డీలర్లంతా గోవాలోనే ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో దొరుతుకున్న డ్రగ్స్ అన్నీ గోవా నుంచే వస్తున్నాయని పేర్కొన్నారు. తాను సీఎం అవ్వక ముందు హైదరాబాద్ లో విచ్చలవిడిగా డ్రగ్స్ దొరికేవని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే డ్రగ్స్ కట్టడి కోసం ఈగల్ ఫోర్స్ పేరుతో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేసి మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపామని తెలిపారు.

ఆదివారం (అక్టోబర్ 11) గోవాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గోయ్ రాఖోన్న్ పాదయాత్రలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నషా ముక్త్ భారత్ పిలుపును గోవా సీఎం ప్రమోద్ సావంత్ అమలు చేయరా అని ప్రశ్నించారు. మీ నాయకుడి ఆదేశాలను కూడా పట్టించుకోరా అని నిలదీశారు.

గోవాలో డ్రగ్స్ కట్టడికి సావంత్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ సర్కారే ఉంది కదా.. డ్రగ్ స్మగ్లింగ్ ను ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారని సూటిగా ప్రశ్నించారు. ప్రముఖ టూరిస్ట్ స్పాట్ గా గుర్తింపు పొందిన గోవాకు డ్రగ్స్ అడ్డా అన్న చెడ్డపేరు అవసరమా అన్నారు. గోవాను బీజేపీ సర్వ నాశనం చేస్తోందని విమర్శించారు.

ప్రభుత్వ స్థలాలను ఇతరులకు కట్టబెట్టడంతో పాటు పర్యావరణాన్ని నాశనం చేస్తోందని ఫైర్ అయ్యారు. గోవా ప్రజల పట్ల బీజేపీ వివక్ష చూపిస్తోందని నిప్పులు చెరిగారు. త్వరలో జరగనున్న గోవా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించబోతుందని సీఎం రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. గోవాకు త్వరలోనే మంచి రోజులు రాబోతున్నాయని చెప్పారు.




## రైతుపై అనుచిత వ్యాఖ్యలు.. తహశీల్దార్ సస్పెన్షన్

గజ్వేల్:
సిద్దిపేట జిల్లా గజ్వేల్ తహశీల్దార్ చిట్టంపల్లి స్వామిపై సస్పెన్షన్ వేటుపడింది. ఇటీవల ఓ రైతును ఉద్దేశించి తహశీల్దార్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. "నువ్వింకా బతికే ఉన్నావా? పురుగుల మందు తాగలేదా?" అని మాట్లాడినట్లుగా ఉన్న వీడియో వైరలయింది. దీంతో తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలంటూ.. రైతులు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఆర్డీవో ప్రాథమిక నివేదిక ఆధారంగా తహసీల్దార్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశించారు.

### రామచందర్ రావుకు

బాధితులను ఆధారాలతో సహా తీసుకొస్తా!

# పొన్నం సవాల్!

- తేదీ, సమయం చెప్పండి.. వాస్తవాలు నిరూపిస్తా!
- తన ఓటు తొలగింపునకు కూడా ప్రయత్నించారని ఆరోపణ
- తెలంగాణలో 70 లక్షల ఓట్లు తొలగించారని మంత్రి ఆరోపణ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లే లక్ష్యంగా తొలగించారని విమర్శ
- తొలగించిన ఓట్లపై స్పష్టమైన లెక్కలు వెల్లడించాలని డిమాండ్
- అర్హుల ఓట్లు ఎన్ని తొలగించారో చెప్పాలని ప్రశ్న



2లో

హైదరాబాద్:
తెలంగాణలో ఓటర్ల జాబితా వివాదంపై రాజకీయ వేడి పెరుగుతోంది. ఓటు హక్కు కోల్పోయిన బాధితులను ఆధారాలతో సహా తీసుకొచ్చి చూపిస్తానంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తేదీ, సమయం చెప్పండి.. ఎన్నికల సంఘం రికార్డులతో సహా వాస్తవాలను నిరూపిస్తా అని ప్రకటించారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్.. యాసంగి పంటలు వేయొద్దు!

- రెండో పంటకు సాగునీరు ఇవ్వలేం: మంత్రి పొంగులేటి
- ఎల్‌నినోతో వర్షాలు తగ్గే అవకాశం
- రానున్న రోజుల్లో సాగు, తాగునీటి కొరత ముప్పు
- ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు నీరిచ్చే ప్రయత్నం
- యాసంగి సాగు చేయకుండా సహకరించాలని రైతులకు విజ్ఞప్తి
- విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచన



2లో..

ఖమ్మం:
ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, దీంతో రానున్న రోజుల్లో సాగునీటితో పాటు తాగునీటి సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# సిద్దిపేట నుంచే మరో ఉద్యమం!



- మళ్లీ గులాబీ జెండా ఎగరాలి: హరీశ్‌రావు
- బీఆర్ఎస్ పునరాగమనానికి సిద్దిపేట నుంచే నాంది కావాలి
- కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సమస్యలు పెరిగాయని విమర్శ
- 24 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపణ
- రైతులకు సాగునీరు, విద్యుత్ అందించాల్సిందే
- సిద్దిపేట అభివృద్ధి పనులకు నిధులివ్వడం లేదని విమర్శ
- రైతుబంధు, రైతుబీమా హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్ రావు

2లో

సిద్దిపేట:
తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట కీలక పాత్ర పోషించిందని హరీశ్ రావు అన్నారు. రానున్న రోజుల్లో మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడేందుకు సిద్దిపేట ఉద్యమాల గడ్డ నుంచే నాంది కావాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధి, రైతుల సంక్షేమం, విద్యుత్ సరఫరా, సాగునీటి సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.




## జర్నలిస్టుల సమస్యల కోసం ప్రెస్ క్లబ్ కార్యాచరణ ప్రణాళిక

హైదరాబాద్:
జర్నలిస్టులకు మౌలిక వసతులు కల్పించడం, వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమాజిగూడలో ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఎస్.విజయకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు హాజరయ్యారు.



## మిర్యాలగూడలో అగ్నిప్రమాదం

మిర్యాలగూడ:
ఇస్లాంపూర్ కాలనీలో చెప్పుల గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీగా మంటలు చెలరేగాయి. అగ్నికీలలు పెద్దఎత్తున వ్యాపించడంతో గోదాంలో నలుగురు కార్మికులు చిక్కుకున్నారు. దీంతో వివరాలు తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గోదాంలో చిక్కుకున్న నలుగురిని సురక్షితంగా రక్షించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



## పోలీస్ స్టేషన్ పై నుంచి దూకిన నిందితుడు

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ పై నుంచి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు. అజయ్‌ది తిమ్మాపూర్ మండలం రామకృష్ణా కాలనీ. అజయ్‌తో పాటు మరో ముగ్గురిని వరుస దొంగతనాల కేసులో నాలుగు రోజుల క్రితం ఎల్ఎండీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

2లో




## క్రిప్టోకరెన్సీ పేరుతో మోసం.. నిందితుల అరెస్ట్

- ఐటీసీ గ్లోబల్ పేరుతో నకిలీ వెబ్‌సైట్
- పోంజీ స్కీమ్, మల్టీ లెవల్ మార్కెటింగ్‌తో మోసం
- తెలంగాణ, ఏపీలో 300--500 మంది బాధితులున్నట్లు అనుమానం
- ఆదిలాబాద్‌లో ఐదుగురి నుంచి రూ.30 లక్షల వసూలు
- ఆరుగురిపై కేసు.. ఇద్దరి అరెస్ట్

## వివేకా హత్య కేసు.. శివశంకర్‌రెడ్డికి ఈడీ నోటీసులు

హైదరాబాద్:
మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో ఏ5 నిందితుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. హత్యకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ఆరా తీయనుంది. సీబీఐ దర్యాప్తు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో విచారణ చేపట్టనుంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టిపెట్టింది. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసులో సోమవారం శివశంకర్‌రెడ్డి విచారణకు హాజరుకానున్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న సునీల్ యాదవ్, ఎర్ర గంగిరెడ్డి, దస్తగిరి పాత్రపై గతంలో ఈడీ విచారణ చేపట్టింది. ఈ నెల 14న కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిని కూడా ఈడీ ప్రశ్నించనుంది.



ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం అక్టోబర్ 12, 2026

www.trinetnews.com

# తెలంగాణలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలంటే...

## సిద్దిపేట నుంచే మరో ఉద్యమానికి నాంది కావాలి: హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి

సిద్దిపేట జిల్లా ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని డిగ్రీ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, వెంకట్రామిరెడ్డి, యాదవ రెడ్డి, ఫరూక్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ బాబు తదితర నాయకులు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రాజెక్టుల ద్వారా సిద్దిపేట జిల్లా సస్యశ్యామలంగా మారిందని హరీశ్ రావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ కోతలు తగ్గించాలని ప్రజలు కోరేవారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ సరఫరా సమస్యలు తీవ్రంగా ఉన్నాయని విమర్శించారు. విద్యుత్ అంతరాయాలతో రైతులు, జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

సిద్దిపేట జిల్లా పదేళ్ల పండుగ ప్రజలందరిదని అన్నారు.

గతంలో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ కావాలన్నా, ఉద్యోగులకు ఏదైనా పని ఉన్నా సంగారెడ్డికి వెళ్లాల్సి వచ్చేదని గుర్తుచేశారు. జిల్లా ఏర్పాటుతో పాటు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల సిద్దిపేట ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. దేశవ్యాప్తంగా సిద్దిపేట జిల్లాకు అనేక అవార్డులు వచ్చాయని, గతంలో ఎన్నికల ప్రచారంలో గోదావరి జలాలు, రైల్వే లైన్, జిల్లా ఏర్పాటు వంటి హామీలు ఇచ్చినప్పటికీ వాటిని నెరవేర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటుతో మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ వంటి కీలక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో పంటలు వేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని హరీశ్ రావు విమర్శించారు. ఎల్‌నినో ప్రభావం పేరుతో తప్పించుకోకుండా రైతులకు సాగునీరు, విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నీటి నిర్వహణలో విఫలమవడం వల్లే కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు.

చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించుకుపోతున్నారని, శ్రీశైలం ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని వ్యాఖ్యానించారు. సాగునీరు అందించడంలో విఫలమైనందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

సిద్దిపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని హరీశ్ రావు ఆరోపించారు. సిద్దిపేటకు నిధులు కేటాయించాలని అధికారులు కోరినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వకుండా పక్కనపెట్టాలని సూచిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో అన్ని పార్టీల నాయకులను సమానంగా చూశారని, ఎవరిపైనా వివక్ష చూపలేదన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటకు రెండుసార్లు వచ్చినప్పుడు కొమురవెల్లి మల్లన్న స్వామి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పారని హరీశ్ రావు అన్నారు. అయినప్పటికీ 24 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి హామీలు నెరవేర్చకపోవడంతోనే తాను రేవంత్ రెడ్డిని 'ఎగవేతల రేవంత్' అని విమర్శిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట, నర్మేట పర్యటనల్లో 45 రోజుల్లో యాసంగి పంటకు రైతుబంధు ఇస్తానని చెప్పి అమలు చేయలేదని ఆరోపించారు. కేసీఆర్ రైతుల కష్టాలు తెలుసుకుని రైతుబీమా పథకాన్ని ప్రవేశపెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరణించిన రైతుల కుటుంబాలకు రైతుబీమా అందలేదని విమర్శించారు.
తాను ఈ స్థాయికి రావడానికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం, కేసీఆర్ అందించిన ప్రోత్సాహమే కారణమని హరీశ్ రావు అన్నారు. ఈ సభకు ప్రజలను తరలించేందుకు తాను ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని, ఎవరికీ ఫోన్ చేయలేదని, కేవలం ఒక పిలుపు మాత్రమే ఇచ్చానని పేర్కొన్నారు. ఆ పిలుపుతో వేలాదిగా ప్రజలు తరలిరావడం తనపై వారికి ఉన్న అభిమానానికి నిదర్శనమని అన్నారు. తన నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావిస్తానని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సిద్దిపేట జిల్లా పండుగను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాల్సి ఉండగా, కేసీఆర్‌కు పేరు వస్తుందనే కారణంతోనే ప్రభుత్వం ఈ వేడుకలను

## రామచందర్ రావుకు పొన్నం సవాల్!

మొదటి పేజీ తరువాయి

పోలీసు బలగాలతో అరెస్టులు చేయించడం కాదని, ఓట్లు తొలగించబడ్డాయని చెబుతున్న బాధితులను నేరుగా తీసుకొచ్చి చూపిస్తానని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పొన్నం.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేపీ నేతలపై మండిపడ్డారు. 'సర్'పై సంచలన ఆరోపణలు చేశారు. తన ఓటును కూడా తొలగించేందుకు ప్రయత్నం జరిగిందని పొన్నం తెలిపారు. తన తండ్రి పేరు సత్తయ్య, సత్యనారాయణ గౌడ్ అని వేర్వేరుగా ఉండటాన్ని సాకుగా చూపించారని ఆరోపించారు. తెలంగాణ వ్యాప్తంగా 70 లక్షల ఓట్లు తొలగించారు. ముఖ్యంగా బీజేపీకి వ్యతిరేకంగా ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లనే తొలగించారని విమర్శించారు.

పేదలు, వృద్ధులు, నిరక్షరాస్యులు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని మంత్రి అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికే ఇబ్బందులు ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో మొత్తం ఎన్ని ఓట్లు తొలగించారు? వాటిలో అనర్హుల ఓట్లు ఎన్ని? పొరపాటున అర్హుల ఓట్లు ఎన్ని తొలగిపోయాయి? అనే వివరాలను స్పష్టమైన లెక్కలతో బయటపెట్టాలని పొన్నం డిమాండ్ చేశారు. ఓటు హక్కుపై ప్రశ్నించే వారిని కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు.

## ఎల్‌నినో ఎఫెక్ట్.. యాసంగి పంటలు వేయొద్దు!

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాగైనా సాగునీరు అందించే ప్రయత్నం చేస్తాం. కానీ రానున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటలు సాగు చేయకుండా సహకరించాలని ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం కేవలం తెలంగాణకే పరిమితం కాదు. మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రభావం ఉండే అవకాశం ఉంది. దానివల్ల ప్రజలందరూ విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి. నీటి కొరత పరిస్థితులను రైతులు అర్థం చేసుకుని రెండో పంట వేయకుండా ఉండాలని మంత్రి కోరారు.

## క్రిప్టోకరెన్సీ పేరుతో మోసం.. నిందితుల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

క్రిప్టో కరెన్సీ పేరుతో వందలమందిని మోసం చేసిన అంతరాష్ట్ర నిందితులను పోలీసులు (ఆదివారం) అరెస్టు చేశారు. ఐటీసీ గ్లోబల్ పేరుతో నకిలీ వెబ్‌సైట్ సృష్టించి అందులో పెట్టుబడి పెడితే రెండేళ్లలో పెట్టుబడులు రెట్టింపు అవుతాయని ప్రజలను మోసం చేశారని పోలీసులు తెలిపారు. మోసంపోంజీ స్కీమ్, మల్టీ లెవల్ మార్కెటింగ్ ద్వారా వందలాది మందికి టోకరా వేశారని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 300 నుంచి 500 మంది బాధితులు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

ఆదిలాబాద్ వన్ టౌన్ పరిధిలో ఐదుగురి నుంచి సుమారు రూ.30 లక్షలు వసూలు చేశారని ఈ సంస్థ బాధితులు ముఖ్యంగా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ బాధితులు ఉన్నట్లు తెలిపారు. జూమ్ మీటింగ్‌లు, హోటళ్లలో సమావేశాలతో ప్రజలకు వల వేశారని రూ. కోట్లలో మోసం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరుగురిపై కేసు నమోదు చేయగా వారిలో ఇద్దరిని అరెస్ట్ చేశారు. వారికి సంబంధించిన ఆస్తులు ఫ్రీజ్ చేయడంతో పాటు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## పోలీస్ స్టేషన్ పై నుంచి దూకిన నిందితుడు

మొదటి పేజీ తరువాయి

నాలుగు రోజుల నుంచి థర్డ్ డిగ్రీ ఇవ్వడంతో భరించలేక అతడు ఆత్మహత్యాయత్నం చేసినట్లు కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. పోలీసుల వేధింపులే అజయ్ ఆత్మహత్యాయత్నానికి కారణమంటూ కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అజయ్‌కు కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోంది. అతడి నడుము విరిగిందని కుటుంబ సభ్యులు అంటున్నారు.

ఇటీవలే, మట్టి ట్రాక్టర్లను విడుదల చేసేందుకు బాబు అనే వ్యక్తిని లంచం అడిగిన కేసులో సీపీ కార్యాలయానికి ఎల్ఎండీ సీఐ, ఎస్సై అటాచ్ అయ్యారు. ఇప్పుడు ఇన్‌చార్జ్ సీఐ సారథ్యంలో మరో ఘటన జరిగింది. అరెస్ట్ చూపించి, కోర్టులో హాజరుపర్చకుండా చిత్రహింసలు పెడుతున్న కొందరు జిల్లాలోని పోలీసుల తీరుపై తరచూ విమర్శలు వస్తున్నాయి. దొంగతనం కేసులో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చూపించక చిత్రవధ చేయడంతోనే సూసైడ్ అటెంప్ట్ చేసినట్లు అజయ్ కుటుంబీకుల ఆరోపిస్తున్నారు.

## ఇండిగో విమానంలో మంటలు... ఎమర్జెన్సీ ల్యాండింగ్

ఢిల్లీ–చెన్నై ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానంలో ఓ ప్రయాణికుడు పవర్ బ్యాంక్ నుంచి మంటలు వచ్చాయి. మంటలు గమనించిన విమాన సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. హుటాహుటాన మంటలను ఆర్పేసారు. అనంతరం ఎమర్జెన్సీగా విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. కాగా ప్రమాద సమయంలో విమానంలో 85 మంది ప్రయాణికులు ఉన్నారు. పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ఘటనపై ఎయిపోర్టు

## జర్నలిస్టుల సమస్యల కోసం ప్రెస్ క్లబ్ కార్యాచరణ ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి

ఏడాది కాలంలో మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు సర్వసభ్య సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ప్రెస్ క్లబ్ స్థలం లీజు వెంటనే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రెస్ క్లబ్ ఏజీఎం ఏకగ్రీవంగా తీర్మానించింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని దీనికోసం అన్ని జర్నలిస్టు సంఘాలను, యూనియన్లను కలుపుకొని కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేందుకు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది.

అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, వయోధిక పాత్రికేయులకు పెన్షన్లను ఇవ్వాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వంపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ప్రెస్ క్లబ్ ఏజీఎం తీర్మానించింది. ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ.రాజేష్, అరుణ అత్తలూరి, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్ , వర్ధెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు ముత్యాల సత్తిబాబు, ఎం. రమాదేవి, రచన ముడుంబై, వనం.నాగరాజు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, అమిత్ బట్టు, అశోక్ దయ్యాల, రాజేశ్వరి కల్యాణం, శంకర్ శిగ సర్వసభ సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టులు దేవులపల్లి అమర్, ఆర్ .శైలేష్ రెడ్డి, దిలీప్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి సహా యూసుఫ్ బాబు తదితరులు హాజరయ్యారు.

మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యుడి కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణం అందజేయాలని ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు నాయకులు దేవులపల్లి అమర్‌ను ఈ సందర్భంగా

## కుటుంబసభ్యులకు లోకేష్ షేర్ చేసి ఫోన్ స్విచ్చాఫ్.. అనుమానంతో వెళ్లి చూస్తే షాక్!

హైదరాబాద్ హైటెక్ సిటీ కొండాపూర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాఘవేంద్ర కాలనీ పరిధిలోని వీ వీ హైట్స్‌లో సౌరభ్ శేఖర్ (36) అనే వ్యక్తి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లోనూ దర్యాప్తు వేగవంతం చేశారు. ఎఎఎవత్మఝఎ: కుటుంబసభ్యులకు లోకేష్ షేర్ చేసి ఫోన్ స్విచ్చాఫ్.. అనుమానంతో వెళ్లి చూస్తే షాక్!

హైటెక్ సిటీ కొండాపూర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాఘవేంద్ర కాలనీ పరిధిలోని వీ వీ హైట్స్‌లో సౌరభ్ శేఖర్ (36) అనే వ్యక్తి అనుమానాస్పద



పరిస్థితుల్లో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లోనూ దర్యాప్తు వేగవంతం చేశారు. మృతుడు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సౌరభ్ శేఖర్ అక్టోబర్ 10వ తేదీ సాయంత్రం తన స్నేహితుడిని కలిసేందుకు ఇంటి నుంచి బయలుదేరాడు. అదే రోజు రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో తాను ఉన్న లొకేషన్‌ను కుటుంబ సభ్యుల వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేశాడు. అయితే మరుసటి రోజు ఉదయం నుంచి కుటుంబ సభ్యులు అతనికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఆందోళన చెందిని సౌరభ్ శేఖర్ సోదరుడు కొండాపూర్‌లోని వీ వీ హైట్స్‌లో ఉన్న ఫ్లాట్ నంబర్ 402కు వెళ్లి చూడగా, అక్కడ సౌరభ్ విగతజీవుడిగా పడిఉండటాన్ని గుర్తించి షాక్‌కు గురయ్యారు.
ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సౌరభ్ శేఖర్ గత పదేళ్లుగా భోజనం చేసిన ప్రతిసారీ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండేవాడని వారు పోలీసులకు తెలిపారు. అయితే తన తమ్ముడి మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి, సౌరభ్ అకస్మిక మృతికి గల అసలు కారణాలను నిర్ధారించేందుకు అన్ని కోణాల్లోనూ లోతైన దర్యాప్తు జరుపుతున్నారు.

## కిరాయి కోసమని వెళ్లి.. అడవిలో శవమై కనిపించిన ఆటో డ్రైవర్.. ఏం జరిగిందో తెలిస్తే..

ఒక ఆటో డ్రైవర్ అదృశ్యమై, చివరకు అటవీ ప్రాంతంలో శవమై కనిపించిన ఘటన సిద్దిపేట జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. కిరాయికి వెళ్లిన వ్యక్తిని గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేసి, ఆధారాలు లభించకుండా ఉండేందుకు అతడి ఆటోను కూడా దహనం చేసిన ఘోర ఉదంతం వెలుగులోకి వచ్చింది.
కిరాయికి వెళ్లిన ఆటో డ్రైవర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణగా హత్య చేసిన ఘటన సిద్దిపేట జిల్లాలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం మన్నాపూర్ గ్రామానికి చెందిన మున్నూరు శ్రీనివాస్ (48) వృత్తిరీత్యా ఆటో నడుపు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 7వ తేదీన ఒక కిరాయి నిమిత్తం తన ఆటోతో బయటకు వెళ్లిన శ్రీనివాస్, రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు ఇరుగుపొరుగున, తెలిసిన వారి వద్ద ఎంత వెతికినా అతని ఆచూకీ లభించలేదు.



అయితే శనివారం నాడు జహీరాబాద్ మండలంలోని తూంకుంట శివారులో గల అటవీ ప్రాంతంలో ఒక కుళ్ళిపోయిన మృతదేహం, కాలిపోయిన ఆటో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ మృతదేహాన్ని అదృశ్యమైన మున్నూరు శ్రీనివాస్‌గా గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు శ్రీనివాస్‌ను నమ్మించి లేదా బలవంతంగా ఈ అటవీ ప్రాంతంలోకి తీసుకువచ్చి హత్య చేశారని, అనంతరం వారు ప్రయాణించిన ఆటోకు నిప్పు పెట్టి దహనం చేశారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

మృతదేహం లభ్యమయ్యే సమయానికి పూర్తిగా కుళ్ళిపోయి, పాడైపోవడంతో ఆసుపత్రికి తరలించే పరిస్థితి లేకపోయింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఘటనా స్థలంలోనే వైద్యులతో పోస్టుమార్టం పరీక్షలను నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య మహాదేవి ఇచ్చిన అధికారిక ఫిర్యాదు మేరకు చిరాగ్పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.

ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. విషయం తెలిసిన వెంటనే జహీరాబాద్ పట్టణ సీఐ రాజబోయిన రవి, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ అధికారులు రంగంలోకి దిగి ఘటనా స్థలంలో వేలిముద్రలు,ఇతర కీలక ఆధారాలను సేకరించారు. శ్రీనివాస్ హత్యకు పాత కక్షలు కారణమా, ఆర్థిక లావాదేవీలా లేక కిరాయి నెపంతో ఆటోను లాక్కోవడానికి జరిగిన ప్రయత్నమా అనే కోణాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు.

## సామాన్యులపై మరో బండ.. పెరిగిన కూరగాయల ధరలు.. ఏయే ధరలు పెరిగాయంటే..?

దేశంలో ఎల్‌నినో ప్రభావంతో కూరగాయలతో పాటు నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఉల్లిపాయల నుంచి వంట నూనె వరకు వంటిల్లో ఉపయోగించే ప్రతీ వస్తువు ధర పెరుగుతోంది. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల నెలవారీ ఇంటి ఖర్చు పెరుగుతోంది. దీనికి తోడు అంతర్జాతీయంగా నెలకొన్న ఘర్షణ వాతావరణంతో సరుకు రవాణాలో అంతరాయం, దేశంలో పెట్రోల్, డీజిల్, ధరలు పెరగడంతో నిత్యావసర సరుకులపై ప్రభావం పడుతోంది. గత రెండు నెల్లల్లో దేశంలో నిత్యావసర సరుకుల ధరలు 5 నుంచి 45 శాతం వరకు పెరిగాయి. దీని వల్ల ఒక్కో కుటుంబంపై రూ.1500 వరకు అదనపు భారం పడుతోంది. పెరిగిన ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి.

### పెరిగిన బియ్యం ధరలు

దేశంలో ఎల్‌నినో ప్రభావం వల్ల పంట సాగు నిలిచిపోవడంతో బియ్యం ధరలు పెరిగాయి. 25 కిలోల బస్తా గతంలో రూ.1200కే లభించగా.. ఇప్పుడు రూ.2 వేల వరకు చేరుకున్నాయి. ఇక ఉల్లిపాయల ధరలు కూడా సెంచరీకి చేరువలో ఉన్నాయి. మొన్నటివరకు కిలో ఉల్లిపాయలు రూ.40కే లభించగా.. ఇప్పుడు రూ.80కి చేరుకున్నాయి. ఇక పంచదార ధరలు ఇటీవల పెరగ్గా.. ఇప్పుడు కాస్త అదుపులోకి వచ్చాయి. అలాగే అన్ని కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. పెద్ద చిక్కుళ్లు కిలో

# అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా 'షీ పవర్' మహిళా భద్రత బైక్ ర్యాలీ

- ●జలవిహార్ నుంచి ట్యాంక్‌బండ్ వరకు ర్యాలీ.. జెండా ఊపి ప్రారంభించిన మంత్రులు జూపల్లి, పొన్నం ప్రభాకర్
- ●మహిళల భద్రత, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం: మంత్రి పొన్నం ప్రభాకర్





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:** మహిళల భద్రత, ఆత్మగౌరవం, సాధికారతపై అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని షీ పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో మహిళా భద్రత బైక్ ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్డులోని పీవీ మార్గ్ వద్ద జలవిహార్ నుంచి ట్యాంక్‌బండ్ చుట్టూ సాగిన ఈ ర్యాలీని మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. మహిళల భద్రత, రహదారి ప్రయాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల హక్కులపై అవగాహన కల్పిస్తూ మహిళా సూపర్ బైకర్లు, స్కూటీ రైడర్లు, సైక్లిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, మహిళల భద్రత, హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛను కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. మహిళలు తమ కలలను సాకారం చేసుకునేందుకు, విద్యను అభ్యసించేందుకు, అన్ని రంగాల్లో ఎదిగేందుకు సమాన అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. మహిళల భద్రత అనేది మహిళలకు మాత్రమే సంబంధించిన అంశం కాదని, ప్రభుత్వం, పోలీసు వ్యవస్థతో పాటు కుటుంబాలు, విద్యాసంస్థలు, కార్యాలయాలు, సమాజం కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళల పట్ల గౌరవం ఇంటి నుంచే ప్రారంభం కావాలని మంత్రి అన్నారు. చిన్నతనం నుంచే పిల్లలకు మహిళలను గౌరవించే విలువలను నేర్పించాలని సూచించారు. మహిళలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు కుటుంబ సభ్యులు ప్రోత్సాహం అందించాలని, వారికి స్వేచ్ఛతో కూడిన సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారని మంత్రి గుర్తుచేశారు. కల్పనా చావ్లా అంతరిక్షంలోకి వెళ్లి స్ఫూర్తిగా నిలిచారని, ఆసియా క్రీడల్లోనూ మహిళా క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. మహిళలకు తగిన అవకాశాలు కల్పిస్తే మరిన్ని విజయాలు సాధించగలరని అన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు తమ ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జూపల్లి సూచించారు. ప్రతిరోజూ కనీసం గంటసేపు వ్యాయామానికి కేటాయించాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక దృఢత్వం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు షీ పవర్ ఫౌండేషన్, మహిళా బైకర్లు భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రచారం చేయడంలో మహిళా బైకర్లు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత, సాధికారత కోసం కృషి చేస్తున్న షీ పవర్ ఫౌండేషన్ నిర్వాహకులను మంత్రులు అభినందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళల భద్రత, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని గుర్తుచేశారు. మహిళలు నిర్భయంగా ప్రయాణించేలా ప్రభుత్వం, పోలీసు శాఖతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నిరంతర అవగాహన అవసరమని, చిన్నారులకు ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సుల జారీలో పారదర్శకత కోసం ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్లను విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ తారిక్ అన్సారీ, మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వైస్ చైర్‌పర్సన్ ప్రీతి రెడ్డి, డీసీపీ శిల్పవల్లి, సీబీఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డా. నరసింహులు, షీ పవర్ ఫౌండేషన్ ఛైర్మన్ మనీష్, ఫౌండేషన్ నిర్వాహకులు అపూర్వ శ్రీవాస్తవ, అల్పనా శరత్, మహిళా సూపర్ బైకర్లు, స్కూటీ రైడర్లు, సైక్లిస్టులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# రైల్వేలో 3,548 గ్రాడ్యుయేట్ స్థాయి ఉద్యోగాలు

## గూడ్స్ ట్రైన్ మేనేజర్ పోస్టులే 2,750.. నవంబరు 6 వరకు దరఖాస్తులు

**న్యూ ఢిల్లీ, అక్టోబరు 11 (ట్రైనెట్ న్యూస్):** డిగ్రీ పూర్తి చేసిన యువతకు భారతీయ రైల్వే ఉద్యోగ అవకాశాలను ప్రకటించింది. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు (ఆర్‌ఆర్‌బీలు) జారీ చేసిన కేంద్రీకృత ఉద్యోగ ప్రకటన సీఈఎన్ నంబరు 06/2026 ద్వారా నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (ఎన్‌టీపీసీ--గ్రాడ్యుయేట్) విభాగంలో మొత్తం 3,548 ఖాళీలను భర్తీ చేయనుంది. వాణిజ్య సేవలు, రైళ్ల నిర్వహణ, ఖాతాలు, పరిపాలన విభాగాల్లో ఈ ఉద్యోగాలు ఉన్నాయి.

మొత్తం ఖాళీల్లో గూడ్స్ ట్రైన్ మేనేజర్ పోస్టులు 2,750 ఉండగా, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులు 371, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ పోస్టులు 300, చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్ పోస్టులు 127 ఉన్నాయి.

ఏడో కేంద్ర వేతన సంఘం ప్రకారం చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్ పోస్టుకు పే లెవల్--6 కింద నెలకు రూ.35,400 ప్రారంభ మూలవేతనం లభిస్తుంది. మిగిలిన మూడు కేటగిరీలకు పే లెవల్--5 కింద నెలకు రూ.29,200 ప్రారంభ మూలవేతనం ఉంటుంది. నిబంధనల ప్రకారం ఇతర భత్యాలు వర్తిస్తాయి.

దరఖాస్తు తేదీలు.. అర్హతలు

ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ అక్టోబరు 8న ప్రారంభమైంది. అర్హులైన అభ్యర్థులు నవంబరు 6 రాత్రి 11.59 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష రుసుము చెల్లింపునకు నవంబరు 8 చివరి తేదీ. దరఖాస్తుల్లో సవరణలకు నవంబరు 9 నుంచి 18 వరకు అవకాశం కల్పించారు.

అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా సమాన అర్హత కలిగి ఉండాలి. ఆయా పోస్టులకు నిర్దేశించిన ప్రత్యేక అర్హతలను కూడా పూర్తి చేయాలి. 2027 జనవరి 1 నాటికి వయస్సు 18 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి. అర్హత కలిగిన వర్గాలకు నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి.

ప్రతిభ ఆధారంగా ఎంపిక

ఎంపిక ప్రక్రియలో మొదటి దశ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ), రెండో దశ సీబీటీ, అనంతరం వర్తించే విధంగా పత్రాల పరిశీలన, వైద్య పరీక్ష ఉంటాయి. అభ్యర్థుల ప్రతిభ, నిర్దేశిత అర్హతల ఆధారంగా ఎంపిక చేస్తారు. అర్హులకు రిజర్వేషన్లు, వయోపరిమితి సడలింపులు, పరీక్ష రుసుము వాపసు నిబంధనలు వర్తిస్తాయి. అర్హత కలిగిన దివ్యాంగ అభ్యర్థులకు నిబంధనల ప్రకారం సహాయక లేఖకుడి సదుపాయం, అదనపు పరీక్ష సమయం కల్పిస్తారు.

సీఈఎన్ నంబరు 06/2026 ప్రకారం జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత టైపింగ్ నైపుణ్య పరీక్ష (సీబీటీఎస్‌టీ)ను మినహాయించారు. అయితే అభ్యర్థులకు ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం, టైపింగ్ నైపుణ్యం ఉండాలి. ఉద్యోగంలో చేరిన తర్వాత నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా ఈ నైపుణ్యాలను అంచనా వేస్తారు.

అభ్యర్థులు పూర్తి నోటిఫికేషన్‌ను పరిశీలించి, తాము దరఖాస్తు చేయదలచిన పోస్టుల అర్హతలను నిర్ధారించుకుని, గడువులోగా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలి.

# జర్నలిస్టుల సమస్యల కోసం ప్రెస్ క్లబ్ కార్యాచరణ ప్రణాళిక




**హైదరాబాద్, అక్టోబర్ 11:** జర్నలిస్టులకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు, వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమాజిగూడ లో ఆదివారం నాడు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఎస్. విజయకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు హాజరయ్యారు. ఏడాది కాలంలో మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు సర్వసభ్య సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు.ప్రెస్ క్లబ్ స్థలం లీజు వెంటనే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రెస్ క్లబ్ ఏజీఎం ఏకగ్రీవంగా తీర్మానించింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని దీనికోసం అన్ని జర్నలిస్టు సంఘాలను, యూనియన్లను కలుపుకొని కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేందుకు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, వయోధిక పాత్రికేయులకు పెన్షన్లను ఇవ్వాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వంపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ప్రెస్ క్లబ్ ఏజీఎం తీర్మానించింది. ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ.రాజేష్, అరుణ అత్తలూరి, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్ , వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు ముత్యాల సత్తిబాబు, ఎం. రమాదేవి, రచన ముదుంబై, వనం.నాగరాజు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, అమిత్ బట్టు, అశోక్ దయ్యాల, రాజేశ్వరి కల్యాణం, శంకర్ శిగ సర్వసభ సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టులు దేవులపల్లి అమర్, ఆర్ .శైలేష్ రెడ్డి, దిలీప్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి సహా యూసుఫ్ బాబు తదితరులు హాజరయ్యారు. మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యుడి కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణం అందజేయాలని ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు నాయకులు దేవులపల్లి అమర్ ను ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ పాలకమండలి శాలువతో సత్కరించింది.

# బెంగాల్ గవర్నర్‌తో ఉత్తరాఖండ్ యువ ప్రతినిధుల భేటీ

## యువ సంగమం ఏడో దశలో పశ్చిమ బెంగాల్ సాంస్కృతిక వారసత్వ పరిచయం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):** 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న యువ సంగమం ఏడో దశలో ఉత్తరాఖండ్ యువ ప్రతినిధుల బృందం పశ్చిమ బెంగాల్‌లో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా అక్టోబర్ 8న పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్. రవితో విద్యార్థులు, అధ్యాపకులు సమావేశమయ్యారు. విద్యాభ్యాసం, సాంస్కృతిక పరస్పర మార్పిడి, దేశంలోని వివిధ ప్రాంతాల యువత మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన అవసరంపై చర్చించారు.కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత విద్యా విభాగం జాతీయ సమైక్యతను పెంపొందించడం, యువత మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. జంటలుగా ఎంపిక చేసిన 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన యువతకు దేశంలోని విభిన్న సంస్కృతులు, విద్యాసంస్థలు, ఆవిష్కరణ వ్యవస్థలు, అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకునే అవకాశం కల్పిస్తోంది.

హేమవతి నందన్ బహుగుణ గఢ్వాల్ విశ్వవిద్యాలయం నోడల్ సంస్థగా వ్యవహరిస్తున్న ఉత్తరాఖండ్ బృందం పర్యటన అక్టోబర్ 7న ప్రారంభమైంది. ఆతిథ్య సంస్థ ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రతినిధులకు ఘన స్వాగతం పలికింది. పశ్చిమ బెంగాల్ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం, సంప్రదాయాలు, విద్యారంగాన్ని పరిచయం చేసేలా పర్యటనను నిర్వహిస్తోంది.

సాంస్కృతిక సందర్శనల్లో భాగంగా అక్టోబర్ 9న ప్రతినిధులు కోల్‌కతాలోని ప్రిన్సెప్ ఘాట్‌తో పాటు సుందర్‌బన్ ప్రాంతాన్ని సందర్శించారు. హుగ్లీ నదీ తీరంలోని ప్రసిద్ధ ప్రిన్సెప్ ఘాట్ వద్ద కోల్‌కతా చారిత్రక వైభవాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించారు.

వివిధ ప్రాంతాల ప్రజలతో మమేకం కావడం, భౌగోళిక సరిహద్దులకు అతీతంగా స్నేహబంధాలను ఏర్పరచుకోవడం ద్వారా ఈ పర్యటన 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని ప్రతిబింబిస్తోంది. ఇటువంటి ప్రత్యక్ష అనుభవాలు యువతలో జాతీయ సమైక్యత, పరస్పర గౌరవం, భారతదేశ వైవిధ్యంపై అవగాహనను పెంపొందించేందుకు దోహదపడుతున్నాయి.

# కొంకణ్--2026 విన్యాసాల కోసం ప్లిమత్ చేరుకున్న ఐఎన్ఎస్ త్రిశూల్

- ●భారత్--బ్రిటన్ నౌకాదళాల సమన్వయం బలోపేతమే లక్ష్యం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):** భారత నౌకాదళానికి చెందిన గైడెడ్ మిసైల్ స్టెల్త్ యుద్ధనౌక ఐఎన్ఎస్ త్రిశూల్ బ్రిటన్‌లోని ప్లిమత్ చేరుకుంది. బ్రిటన్ రాయల్ నేవీతో కలిసి నిర్వహిస్తున్న 'కొంకణ్--2026' ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల్లో ఈ నౌక పాల్గొంటోంది. భారత్--బ్రిటన్ మధ్య ఏటా నిర్వహించే కొంకణ్ విన్యాసాలు ఇరు దేశాల దీర్ఘకాలిక సముద్ర భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. గత రెండు దశాబ్దాల్లో ఈ విన్యాసాల పరిధి, సంక్లిష్టత గణనీయంగా పెరిగాయి. సముద్ర కార్యకలాపాల్లో రెండు నౌకాదళాల మధ్య సమన్వయం, పరస్పర అవగాహనను మెరుగుపరచడంతో పాటు సముద్ర భద్రత సహకారాన్ని బలోపేతం చేస్తున్నాయి.అక్టోబర్ 8 నుంచి 15 వరకు ప్లిమత్ తీరానికి సమీపంలో రెండు దశల్లో విన్యాసాలు నిర్వహిస్తున్నారు. నౌకాశ్రయ దశలో వృత్తిపరమైన చర్చలు, పరస్పర నౌకల సందర్శనలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. సందర్శకులకు యుద్ధనౌకను వీక్షించే అవకాశం కూడా కల్పిస్తున్నారు.సముద్ర దశలో గగనతలం, సముద్ర ఉపరితలం, నీటి అడుగున జరిగే కార్యకలాపాలకు సంబంధించిన సంక్లిష్ట విన్యాసాలు నిర్వహిస్తారు. ఒక నౌకకు చెందిన హెలికాప్టర్‌ను మరో నౌకపై దించడం, ఆయుధ కాల్పులు, గగనతల రక్షణ సాధన, నౌకల నిర్వహణలో క్లిష్ట విన్యాసాలు, జలాంతర్గాముల నిరోధక సాధన ఇందులో భాగంగా ఉంటాయి.సురక్షితమైన, స్వేచ్ఛాయుత సముద్రాల కోసం ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ విన్యాసాలు పునరుద్ఘాటిస్తున్నాయి. 'భారత్--బ్రిటన్ విజన్ 2035'లో పేర్కొన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుగుణంగా ఇవి కొనసాగుతున్నాయి.ఉత్తమ విధానాల పరస్పర మార్పిడి ద్వారా క్లిష్టమైన సముద్ర పరిస్థితుల్లో రెండు నౌకాదళాలు సమన్వయంతో పనిచేసే సామర్థ్యాన్ని కొంకణ్--2026 మరింత పెంపొందించనుంది. సముద్ర శాంతి, భద్రత కోసం భారత, బ్రిటన్ నౌకాదళాల మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని ఈ విన్యాసాలు ప్రతిబింబిస్తున్నాయి.

# మత్తుకు దూరంగా.. ఆరోగ్యానికి చేరువగా యువత

- ●వారణాసిలో 5.5 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీకి నాయకత్వం వహించిన కేంద్ర మంత్రి మాండవీయ




**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, రోజువారీ జీవితంలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పిలుపునిచ్చారు. వారణాసిలో నిర్వహించిన 94వ 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమానికి ఆయన నాయకత్వం వహించారు. 'వికసిత భారత్ కోసం మత్తురహిత యువత' ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా సైక్లిస్టులు, వెయ్యి మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. 2026 ఐచి--నగోయా ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన ప్రాచీ చౌధరి, పారుల్ చౌధరి, జయ్ కుమార్, రాజ్ కుమార్ పాల్ కార్యక్రమంలో పాల్గొని యువతను ఉత్సాహపరిచారు. ఉదయం 6 గంటలకు నమో ఘాట్ వద్ద ధ్యానంతో కార్యక్రమం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని కన్హా శాంతివనంలో ఉన్న హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ యువజన వ్యవహారాల డైరెక్టర్ డాక్టర్ నివేదిత శ్రేయాన్స్ ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనానికి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత అవసరమని వివరించారు. అనంతరం కథక్ నృత్య ప్రదర్శన, ఉత్సాహభరితమైన జుంబా సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా మాండవీయ మాట్లాడుతూ యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టి, మత్తురహిత తరాన్ని నిర్మించాలనే సంకల్పంతో మంత్రి, పాల్గొన్నవారు 'నశా ముక్త్ భారత్' ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నమో ఘాట్ నుంచి సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం వరకు నిర్వహించిన 5.5 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీకి మాండవీయ నాయకత్వం వహించారు. వారణాసి వీధుల్లో సాగిన ఈ ర్యాలీ ద్వారా మత్తురహిత యువత, ఆరోగ్యకరమైన భారత్ సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.

# స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఎలగందుల సురేష్‌కు యూనిస్కో కౌన్సిల్ సభ్యులు వెంకటరమణ రావు అదోని మద్దతు



**నల్గొండ, అక్టోబరు 11 (ట్రైనెట్ న్యూస్):** స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ ఎలగందుల సురేష్‌కు శ్రీ దత్త ఇన్ఫోటెక్ కన్సల్టెంట్స్ వ్యవస్థాపకులు, సీఈఓ అదోని వెంకట రమణ రావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తొలిసారిగా ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తున్న సురేష్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.నల్గొండకు చెందిన సురేష్ ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కృషి చేస్తున్నారని వెంకట రమణ రావు పేర్కొన్నారు. విద్యావంతుడిగా, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా వెనుకబడిన వర్గాల సమస్యలు, హక్కులు, అభివృద్ధి అంశాలపై స్పందిస్తున్నారని తెలిపారు.జర్నలిజంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ సురేష్ చురుకుగా పాల్గొంటున్నారని చెప్పారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయనకు తన మద్దతు ఉంటుందని వెంకట రమణ రావు వెల్లడించారు.

# కొంకణ్--2026 విన్యాసాలకు ఐఎన్ఎస్ త్రిశూల్

- ●బ్రిటన్‌లోని ప్లిమత్ చేరుకున్న భారత యుద్ధనౌక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):** భారత నౌకాదళానికి చెందిన గైడెడ్ మిసైల్ స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ త్రిశూల్ బ్రిటన్‌లోని ప్లిమత్ చేరుకుంది. రాయల్ నేవీతో కలిసి నిర్వహించే 'కొంకణ్--2026' ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల్లో ఈ యుద్ధనౌక పాల్గొననుంది.

భారత్--బ్రిటన్ మధ్య ఏటా నిర్వహిస్తున్న కొంకణ్ విన్యాసాలు ఇరు దేశాల దీర్ఘకాలిక సముద్ర భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. గత రెండు దశాబ్దాల్లో వీటి పరిధి, సంక్లిష్టత గణనీయంగా పెరిగాయి. సముద్ర కార్యకలాపాల్లో రెండు నౌకాదళాలు కలిసి పనిచేసే సామర్థ్యాన్ని, పరస్పర అవగాహనను మెరుగుపరుస్తూ సముద్ర భద్రత సహకారంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

అక్టోబర్ 8 నుంచి 15 వరకు ప్లిమత్ తీరానికి సమీపంలో రెండు దశల్లో ఈ విన్యాసాలు నిర్వహిస్తున్నారు. నౌకాశ్రయ దశలో వృత్తిపరమైన చర్చలు, పరస్పర నౌకల సందర్శనలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. సందర్శకులకు యుద్ధనౌకను వీక్షించే అవకాశం కూడా కల్పిస్తున్నారు.

సముద్ర దశలో గగనతలం, సముద్ర ఉపరితలం, నీటి అడుగున కార్యకలాపాలకు సంబంధించిన సంక్లిష్ట విన్యాసాలు నిర్వహిస్తారు. ఒక నౌకకు చెందిన హెలికాప్టర్లను మరో నౌకపై దించడం, ఆయుధ కాల్పుల సాధన, గగనతల రక్షణ విన్యాసాలు, క్లిష్టమైన నౌకా నిర్వహణ సాధన, జలాంతర్గాముల నిరోధక విన్యాసాలు ఇందులో భాగంగా ఉంటాయి.

సురక్షితమైన, బహిరంగమైన, స్వేచ్ఛాయుత సముద్రాల పరిరక్షణకు ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ కార్యక్రమం పునరుద్ఘాటిస్తోంది. 'భారత్--బ్రిటన్ విజన్ 2035'లో పేర్కొన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఉత్తమ విధానాల పరస్పర మార్పిడి, అవగాహన ద్వారా క్లిష్టమైన సముద్ర పరిస్థితుల్లో రెండు నౌకాదళాలు సమన్వయంతో పనిచేసే సామర్థ్యాన్ని కొంకణ్--2026 మరింత బలోపేతం చేయనుంది. సముద్ర శాంతి, భద్రత పట్ల భారత, బ్రిటన్ నౌకాదళాల ఉమ్మడి సంకల్పానికి ఈ విన్యాసాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం అక్టోబర్ 12, 2026
www.trinetnews.com

# వికసిత్ భారత్‌కు యువతే చోదకశక్తి: ప్రధాని మోదీ

- చెన్నైలో జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ స్వర్ణోత్సవాల్లో ప్రధాని



**చెన్నై, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):** యువతలోని ఉత్సాహం, ప్రతిభ, ఆత్మవిశ్వాసం భారతదేశ భవిష్యత్తుపై అపారమైన నమ్మకాన్ని కలిగిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని చెన్నైలో జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ స్కూల్ స్వర్ణోత్సవాల్లో ఆదివారం ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నవరాత్రుల తొలి రోజున శివశక్తుల పవిత్ర నేలను సందర్శించడం ఆనందంగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. విద్యార్థుల్లో కనిపిస్తున్న సానుకూల శక్తి, ఉత్సాహం పండుగకు శుభారంభాన్ని అందించాయని అన్నారు. "మీ అందరి కళ్లలో భారతదేశ భవిష్యత్తు కనిపిస్తోంది" అని వ్యాఖ్యానించారు.

వికసిత్ భారత్ లక్ష్యాన్ని ముందుకు నడిపించే శక్తిగా ఎదగాలని నేటి యువత ఆకాంక్షిస్తోందని మోదీ అన్నారు. ఈ లక్ష్యసాధనకు అవసరమైన వినూత్న ఆలోచనలు, పరిష్కారాలు భారత్‌తోపాటు ప్రపంచ భవిష్యత్తును కూడా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు అందించే సామర్థ్యం భారత యువతకు ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో విస్తరిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

**ఏడుగురు విద్యార్థులతో ప్రారంభమై.. 15 సంస్థలకు విస్తరణ**

విశ్వ హిందూ విద్యా కేంద్రం 1975లో చెన్నైలోని వెస్ట్ మాంబళంలో కేవలం ఏడుగురు విద్యార్థులతో, పరిమిత వనరులతో ప్రారంభమైందని ప్రధాని గుర్తుచేశారు. ఆధునిక సౌకర్యాలు, సొంత భవనం లేకపోయినా వ్యవస్థాపకుల సంకల్పం, సేవాభావంతో సంస్థ అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం తమిళనాడులోని వివిధ ప్రాంతాల్లో 15 విద్యాసంస్థలకు విస్తరించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి సహకరించిన జైగోపాల్ గరోడియా సేవలను స్మరించారు. సంస్థ విజయప్రస్థానంలో భాగస్వాములైన ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. యాభై ఏళ్ల ఈ ప్రయాణం అంకితభావానికి, నిబద్ధతకు, యువ జీవితాలను తీర్చిదిద్దే కృషికి నిదర్శనమని అన్నారు.

కొన్ని నెలల క్రితం నాగర్‌కోయిల్‌లో గిరిజా అమ్మను, పలువురు పిల్లలను కలుసుకున్న సందర్భాన్ని ప్రధాని గుర్తుచేశారు. దేశ భవిష్యత్తుపై ఆమెకున్న అంకితభావం, ఆత్మవిశ్వాసం తనను ప్రభావితం చేశాయని చెప్పారు. ఆ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం స్వర్ణోత్సవాలకు హాజరైనట్లు తెలిపారు.

సైనికుల కోసం రోజుకు ఒక్క రూపాయి పొదుపు చేయాలని గిరిజా అమ్మ విద్యార్థులను ప్రోత్సహించిన విషయాన్ని 'మన్ కీ బాత్'లో ప్రస్తావించానని మోదీ చెప్పారు. వేలాది మంది పిల్లలు కలిసి రూ.40 లక్షలు సమకూర్చడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు సహాయం చేయడం, స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి సేవల ద్వారా విద్యాలయం విద్యార్థుల్లో విలువలను పెంపొందిస్తోందని ప్రశంసించారు.

**నేర్చుకున్న జ్ఞానాన్ని జీవితంలో ఆచరించాలి**

మహనీయుడు తిరువళ్లువర్ బోధనలు విద్యార్థులకు ఎంతో అవసరమని ప్రధాని అన్నారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు 'తిరుక్కురళ్' రష్యన్ అనువాదాన్ని అందించినట్లు తెలిపారు. జీవితాంతం కొత్త విషయాలు నేర్చుకోవాలనుకునే వారికి తిరుక్కురళ్ గొప్ప మార్గదర్శకమని పేర్కొన్నారు. నేర్చుకోవడంతోపాటు ఆ జ్ఞానాన్ని జీవితంలో ఆచరించడం కూడా ముఖ్యమనే తిరువళ్లువర్ సందేశాన్ని విద్యార్థులు అనుసరించాలని సూచించారు.

మహాకవి సుబ్రహ్మణ్య భారతి ఆలోచనలపై కాశీలోని ఆధ్యాత్మికత, జాతీయ చైతన్యం ప్రభావం చూపాయని మోదీ అన్నారు. ఆయన జీవితాన్ని, భావజాలాన్ని అధ్యయనం చేయాలని విద్యార్థులను కోరారు. భారతి ఇచ్చిన 'అచ్చమిల్లై.. అచ్చమిల్లై' అంటే 'భయం లేదు.. భయం లేదు' అనే సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని పెద్ద కలలు కనాలని, భిన్నంగా ఆలోచించాలని, నిర్భయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

దేశవ్యాప్తంగా పర్యటించడం ద్వారా భారత వైవిధ్యాన్ని అర్థం చేసుకున్నానని ప్రధాని తెలిపారు. 1990వ దశకం ప్రారంభంలో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సాగిన ఏక్తా యాత్రలో గిరిజా అమ్మతో పరిచయం ఏర్పడిందని గుర్తుచేశారు. తమిళ భాష, సంస్కృతిపై తనకున్న ప్రేమకు ఈ అనుభవాలు కూడా కారణమని అన్నారు. విద్యార్థులు దేశంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి, తమిళ కవిత్వం, కథలు, సంప్రదాయాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు. భిన్న నేపథ్యాలకు చెందిన వారితో ఏర్పడే స్నేహాలు జాతీయ ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

**విద్య, క్రీడల్లో విస్తరిస్తున్న అవకాశాలు**

దేశ విద్యారంగంలో విస్తృత మార్పులు జరుగుతున్నాయని ప్రధాని అన్నారు. 2014లో 750గా ఉన్న విశ్వవిద్యాలయాల సంఖ్య ప్రస్తుతం 1,300కు పైగా పెరిగిందని, కళాశాలల సంఖ్య 38 వేల నుంచి 52 వేలకు పైగా చేరిందని తెలిపారు. కొత్త ఐఐటీలు, ఐఐఎంలు, ఐఐఐటీలు, ఎయిమ్స్ సంస్థల ఏర్పాటుతో విద్యార్థులకు అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు.

నూతన విద్యా విధానంతో విద్య నాణ్యత మెరుగుపడుతోందని మోదీ అన్నారు. 2015లో క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో 14 భారత విశ్వవిద్యాలయాలు ఉండగా, తాజా ర్యాంకింగ్స్‌లో వాటి సంఖ్య 52కు చేరిందని తెలిపారు. విద్యాసంస్థలు పెరగడం విద్యార్థులకు మరిన్ని ఎంపికలు, అవకాశాలను అందిస్తోందన్నారు.

క్రీడలను వృత్తిగా ఎంచుకోవాలనుకునే యువతకు మెరుగైన శిక్షణ, మౌలిక సదుపాయాలు, సహకారం అందిస్తున్నామని ప్రధాని చెప్పారు. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సన్నద్ధమవుతోందని, 2036 ఒలింపిక్స్‌ను నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. యువ క్రీడాకారులు దేశాన్ని అంతర్జాతీయ క్రీడారంగంలో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రసంగం ముగింపులో విద్యార్థులతో కలిసి "మనం సాధిస్తాం" అంటూ ప్రధాని సంకల్పం చేయించారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం, ప్రపంచంలోని తొలి మూడు ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను నిలపడం, స్వావలంబనతో ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం, ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం, చంద్రుడిపై భారతీయుడు అడుగుపెట్టడం వంటి లక్ష్యాల సాధనకు యువత అంకితం కావాలని పిలుపునిచ్చారు.

# ఐఐటీఎం పుణెలో యువ పరిశోధకుల వర్క్‌షాప్

- ఎస్టిక్ సదస్సుకు సన్నాహక కార్యక్రమం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):** పుణెలోని భారత ఉష్ణమండల వాతావరణ శాస్త్ర సంస్థ (ఐఐటీఎం) ఆదివారం మేఘదూత్ హాల్‌లో ప్రారంభ దశ పరిశోధకుల కోసం 'ఏపీఏఆర్‌సీ ఎర్లీ కెరీర్ వర్క్‌షాప్' నిర్వహించింది. 'ది ఈసీఆర్ నెక్సస్: పరిశోధకుల స్వరాలు, సాధనాలు, విజ్ఞానాన్ని సమాజంతో అనుసంధానించడం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమం, రాబోయే 'ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్' (ఎస్టిక్)కు సన్నాహక వేదికగా నిలిచింది. కార్యక్రమంలో కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ టి. శ్రీనివాస కుమార్ ప్రధాన ప్రసంగం చేశారు. ఎస్టిక్ సదస్సు దార్శనికతను, వ్యూహాత్మక లక్ష్యాలను వివరించారు. భారతదేశ భవిష్యత్ అభివృద్ధికి విజ్ఞానం, సాంకేతికత, విధానాల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. పరిశోధన, ఆవిష్కరణలకు బలమైన అనుకూల వాతావరణాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. కీలక శాస్త్రీయ రంగాల్లో పురోగతిని సాధించడంతోపాటు పరిశోధకులు, విధాన రూపకర్తలు, పరిశ్రమల ప్రతినిధులు కలిసి పనిచేసేందుకు వేదికలను ఏర్పాటు చేయడంలో మంత్రిత్వ శాఖ నిబద్ధతను ఆయన వివరించారు. నూతన సాంకేతిక విజయాలను సుస్థిర జాతీయ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సంబంధిత వర్గాలకు పిలుపునిచ్చారు. విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో పరివర్తనాత్మక కార్యక్రమాలపై విస్తృత చర్చలకు ఎస్టిక్ వేదిక కానుందని ఈ సన్నాహక కార్యక్రమం స్పష్టం చేసింది.

# గోవాలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- బీజేపీ పాలనలో డ్రగ్స్, భూ మాఫియా పెరిగిపోయాయి
- పేదలు, దళితులు, మైనారిటీల ఓట్లు తొలగించే కుట్ర: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



**గోవా, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:** 2027లో గోవాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పాలనలో గోవా ప్రజలు విసిగిపోయారని, మరోసారి ఆ పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రంలోని భూములు, ఆస్తులు ఇతరుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని విమర్శించారు. గోవాలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు, రాహుల్ గాంధీ ప్రతినిధిగా తాను గోవాకు వచ్చానని రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో నిరసన కార్యక్రమాల కారణంగా రాహుల్ గాంధీ రాలేకపోయారని చెప్పారు.

బీజేపీ ప్రభుత్వ హయాంలో గోవా డ్రగ్స్‌కు కేంద్రంగా మారిందని, యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని ఆరోపించారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ రాష్ట్ర అభివృద్ధి కంటే ఆస్తులను ఇతరులకు అప్పగించడంపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. డ్రగ్స్ మాఫియా, భూ మాఫియాకు అడ్డుకట్ట వేయాలంటే కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.

**ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోంది**

జ్ఞానేష్ కుమార్ పేరుతో పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజలను ఏకం చేసేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపడితే, ప్రధాని మోదీ ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తున్నారని విమర్శించారు. బీజేపీని రావణుడితో, కాంగ్రెస్‌ను రాముడితో పోల్చిన ఆయన.. బీజేపీని ఓడించేందుకు గోవా ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో, 2027లో గోవాలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గోవా నుంచి ప్రారంభమయ్యే రాజకీయ మార్పు దేశవ్యాప్తంగా విస్తరించి, ఢిల్లీలో ఎర్రకోటపై కాంగ్రెస్ త్రివర్ణ పతాకం ఎగురవేసే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# బహుజన తెలంగాణ కోసం బతుకమ్మ మరో ఉద్యమ స్వరూపం కావాలి: కవిత

- ఉస్మానియాకు రూ.1,000 కోట్లు సాధించే వరకు పోరాడుతాం
- ఈవీఎంలు తొలగించి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలి





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:** బహుజన తెలంగాణ నిర్మాణం కోసం బతుకమ్మ మరోసారి ఉద్యమ స్వరూపం దాల్చాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పేదింటి బిడ్డలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కల్పించాలని, యూనివర్సిటీలు నాయకులను తయారు చేసే ఫ్యాక్టరీలుగా మారాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ కీలక స్ఫూర్తిగా నిలిచిందని, ఇప్పుడు సమానత్వం, స్వేచ్ఛ, అన్ని వర్గాలకు అధికారంలో ప్రాతినిధ్యం కల్పించేందుకు మరోసారి ఉద్యమ సాధనంగా మారాలని కవిత అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమానికి కేంద్రంగా నిలిచిందని గుర్తుచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1,000 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి ఆరు నెలలు గడిచినా నిధులు విడుదల కాలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి నుంచి ఆ నిధులను ముక్కుపిండి అయినా సాధిస్తామని అన్నారు. యూనివర్సిటీల్లో అధ్యాపకుల కొరత, హాస్టళ్లలో కనీస సౌకర్యాల లేమిపై ఆందోళన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేశాయని పేర్కొంటూ, గతంలో బీఆర్ఎస్‌లో భాగస్వామిగా ఉన్నందుకు మరోసారి క్షమాపణలు చెబుతున్నానన్నారు.

**ఎన్నికల వ్యవస్థ మారాలి**

చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌ను మార్చడం మాత్రమే పరిష్కారం కాదని, మొత్తం ఎన్నికల వ్యవస్థలో మార్పులు రావాలని కవిత అన్నారు. ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ విధానాన్ని తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, యువత నాయకులుగా ఎదిగేందుకు యూనివర్సిటీలు వేదికలు కావాలని సూచించారు. రాహుల్ గాంధీ ప్రకటించిన రోహిత్ వేముల చట్టం, జాబ్ క్యాలెండర్ హామీల అమలుపై కూడా ప్రశ్నించారు. విద్యార్థులు ఫాలోవర్లుగా కాకుండా నాయకులుగా ఎదగాలని, పేద కుటుంబాల పిల్లలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించేలా యూనివర్సిటీల్లో స్వేచ్ఛాయుత ఆలోచనలకు ప్రాధాన్యం ఇవ్వాలని కవిత పిలుపునిచ్చారు.

# విజయవంతంగా ముగిసిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ 3 రోజుల స్పెయిన్ పర్యటన

- ఏపీ పర్యాటకరంగానికి గ్లోబల్ గుర్తింపు లభించేలా మంత్రి దుర్గేష్ ప్రత్యేక కృషి



**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మూడు రోజుల స్పెయిన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పునరుద్ధరించడానికి, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి, నూతన సాంకేతికతలను ప్రవేశపెట్టడానికి మంత్రి దుర్గేష్ ఈ పర్యటనలో చేసిన కృషి విశేష ప్రశంసలు పొందింది. స్పెయిన్‌లోని సెవిల్లె నగరంలో జరిగిన ప్రతిష్టాత్మక 'టూరిజం ఇన్నోవేషన్ సమ్మిట్-2026' లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని చేసిన ప్రసంగం, ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.. గ్లోబల్ టూరిజం ట్రెండ్స్, స్మార్ట్ డెస్టినేషన్స్, సుస్థిర పర్యాటక విధానాలపై పర్యాటక నిపుణులతో మంత్రి దుర్గేష్ సుదీర్ఘంగా చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా రూపుదిద్దుకున్న వినూత్న మోడల్ 'చీఱఎఖ ూ×'(చీవబథీుశ్రీ ×త్వశ్రీశ్రీఱస్త్రవఅఎవ ఎవతీఱుఎబశ్రీుతీ ఖఅఱటఱవస వీశీసవశ్రీ) ను మంత్రి దుర్గేష్ ప్రపంచ వేదికపై ఆవిష్కరించారు. 'ఱఇ-జూశ్రీబతీస్త్రవతీ' సంస్థ సహకారంతో ఏపీలోని 100కు పైగా ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులకు తమ సొంత భాషలోనే సమాచారం అందించేలా ఈ సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా స్పెయిన్‌కు చెందిన పలు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పర్యాటక సంస్థలతో మంత్రి దుర్గేష్ నేరుగా సమావేశమయ్యారు. సుదీర్ఘ తీరప్రాంతంలో వెల్ నెస్ సెంటర్లు, టెంపుల్ టూరిజం, ఎకో-టూరిజం, రిసార్టుల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. సమ్మిట్‌లో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. మీరు ఇప్పటికే భారతదేశాన్ని చూశామని భావిస్తే.. ఒక్కసారి ఆంధ్రప్రదేశ్ వచ్చి చూడండి, మేము మిమ్మల్ని ఖచ్చితంగా ఆశ్చర్యపరుస్తాం"లి అని పిలుపునివ్వడం గ్లోబల్ డెలిగేట్లను విశేషంగా ఆకట్టుకుంది. పర్యటన అనంతరం విజయవాడ చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ స్పెయిన్ పర్యటన ద్వారా లభించిన అనుభవాలు, ఆధునిక సాంకేతికత, అంతర్జాతీయ పెట్టుబడుల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు వేగవంతమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.. మీ సందర్భంగా స్పెయిన్ లో తనకు లభించిన ఆతిథ్యం పట్ల మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు.

# బోధన్ మార్కెట్ కమిటీ డైరక్టర్ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు



బోధన్ :నియోజకవర్గ పరిధిలోని అయిదు మండలాలు అయిన సాలూర, బోధన్, ఎడపల్లి, రెంజల్, నవీపేట్ పరిధిలో గల ఏకైక వ్యవసాయ మార్కెట్ కమిటీకి డైరక్టర్ గా ఒకటి గిరిజనులకు రిజర్వడ్ అయి ఉంటుంది ఈ డైరక్టర్ పదవిని తనకు నామినేట్ చేసి ఇచ్చిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి ఈ సందర్భంగా డైరక్టర్ గా నియామకం అయినా జాదవ్ గణేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు ఈ డైరక్టర్ పదవి కోసం సహకరించిన రెంజల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అయినా మోబిన్ ఖాన్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం అక్టోబర్ 12, 2026

www.trinetnews.com

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిని గెలిపించండి

- గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- జనసైనికుల త్యాగాలకు తగిన గుర్తింపు ఇవ్వాలి
- స్థానిక ఎన్నికల్లో జన సైనికులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి
- గిరిజన గ్రామాల అభివృద్ధిని గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది
- ప్రజా అవసరాలను విస్మరించి.. పార్టీ రంగుల కోసం వందల కోట్ల ఖర్చు చేసింది
- రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా నిధుల కేటాయించాము
- రహదారులు, ఉపాధి, వైద్య సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకున్నాం
- అడవితల్లి బాట 2.0 ద్వారా రూ.2,052 కోట్లతో 2,569 పనులకు శ్రీకారం
- -ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్



**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అండగా నిలిచి, కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. కూటమిలోని అన్ని పార్టీల నాయకులు, జన సైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగుతూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. కూటమి ఏర్పాటు, విజయం కోసం జనసేన పార్టీ, జనసైనికులు ఎన్నో త్యాగాలు చేశారని, వారి త్యాగాలను గుర్తిస్తూ పొత్తు ధర్మానికి అనుగుణంగా స్థానిక సంస్థల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు జనసైనికుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఉండాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం, కూటమి కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం లభించేలా కూటమిలోని ప్రతి నాయకుడు అండగా నిలవాలని కోరారు. ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కాకవాడలో అడవితల్లి బాట 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "2014లో కూటమికి మద్దతుగా నిలిచినప్పుడు ఏ ఒక్క జనసైనికుడు పదవులూ ఆశించలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని భావించి నిస్వార్థంగా పని చేశారు. పార్టీ కోసం, కూటమి కోసం తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి ఎన్నో త్యాగాలు చేశారు. నారా చంద్రబాబు నాయుడు గారి అరెస్టు సమయంలో కూడా జనసైనికులు, వీరమహిళలు రోడ్లపైకి వచ్చి తమ సంఘీభావాన్ని చాటారు. కష్టకాలంలో అండగా నిలిచిన వారి త్యాగాలను మనం ఎప్పటికీ మర్చిపోకూడదు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ జనసైనికులు, వీరమహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. వారి త్యాగాలకు తగిన గౌరవం లభించాలి. పదవులు ఆశించకుండా అండగా నిలిచిన వారి నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలి.

### అడవితల్లి బాట లక్ష్యం అదే

గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించి, వాటిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. రహదారుల నిర్మాణం ద్వారా గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, రవాణా, మార్కెట్ సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నాం. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పీఎం-జన్మన్, పీఎంజీఎస్వై-4, ఉపాధి హామీ పథకాల సమన్వయంతో 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించాం. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పోలవరం, శ్రీకాకుళం, విజయనగరం, నంద్యాల, ఏలూరు జిల్లాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ కార్యక్రమం కింద 858 గిరిజన ఆవాసాలకు 1,662 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి రూ.1,406 కోట్లతో పనులు చేపట్టాం. ఇదే స్ఫూర్తితో అడవితల్లి బాట 2.0 ద్వారా మరో 1,341 ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనల నిర్మాణం కోసం రూ.2,052 కోట్లతో మొత్తం 2,569 పనులను మంజూరు చేశాం. 2018లో చేపట్టిన పోరాట యాత్ర సందర్భంగా ఉత్తరాంధ్ర ఏజెన్సీ ప్రాంతాల్లోని అనేక గిరిజన గ్రామాలను సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను. రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి ఎంత దూరంగా ఉన్నాయో అర్థం చేసుకున్నానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాం అని అన్నారు. అయితే, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం సాధారణ గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే ఎంతో క్లిష్టమైన ప్రక్రియ. కొండల మధ్య కిలోమీటర్ల మేర మార్గాలను ఏర్పాటు చేయడంతోపాటు, భారీ బండరాళ్లను తొలగించాలన్నారు.
అవసరమైన చోట రాక్ కట్టింగ్, కంట్రోల్ బ్లాస్టింగ్ చేపట్టాలి. కొండ వాలులను స్థిరపరిచి, రహదారికి పటిష్ఠమైన పునాది వేసిన తర్వాత గ్రావెల్, ఇతర పొరలను ఏర్పాటు చేసి బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంటుందని చెప్పారు.

### 83 వేల మంది రైతులకు లబ్ధి

గిరిజన కుటుంబాలకు స్థిరమైన ఆదాయాన్ని కల్పించి, వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఉద్యానవనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉపాధి హామీ, వీబీ-జీ రామ్ జీ పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో 85 వేల ఎకరాల్లో ఉద్యానవనాలను అభివృద్ధి చేసి, సుమారు 83 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చాం అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ సాగును ప్రోత్సహించడంతో పాటు, కాఫీ తోటలకు నీడనిచ్చే సిల్వర్ ఓక్ వంటి మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నాం అని వివరించారు. అలాగే, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాం అని పవన్ కళ్యాణ్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు సుంకరమెట్ట కాఫీ తోటల్లో వుడెన్ బ్రిడ్జి, కానోపీ వాక్‌లను నిర్మించాం అన్నారు. మారేడుమిల్లిలో 11 హెక్టార్ల విస్తీర్ణంలో అరోమా కానోపీ వాక్, ట్రెక్కింగ్ వంటి కార్యకలాపాల ద్వారా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నాం అని తెలిపారు. నల్లమలలో జంగిల్ సఫారీని అభివృద్ధి చేయడం ద్వారా చెంచు గిరిజన కుటుంబాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యాలు కల్పించడంలో గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. ప్రజల అవసరాల కోసం ఖర్చు చేయాల్సిన నిధులను శిలాఫలకాల ఏర్పాటు కోసం, ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయడం కోసం, కోర్టుల ఆదేశాల తర్వాత ఆ రంగులను తొలగించి మళ్లీ కొత్త రంగులు వేయడం కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అహంకారంతో ప్రజలను భయపెట్టే పరిస్థితులు ఉండకూడదు. తప్పును ప్రశ్నించే ధైర్యం ప్రజలకు ఉండాలి. అదే సమయంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను కూడా గుర్తించాలి. ధైర్యంగా ఉండాలి, బాధ్యతగా వ్యవహరించాలి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి" డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# 'ఇంద్ర--2026' విన్యాసాల కోసం రష్యాకు చేరుకున్న ఐఎన్ఎస్ సహ్యాద్రి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):**
భారత నౌకాదళం, రష్యా నౌకాదళం సంయుక్తంగా నిర్వహించనున్న 'ఇంద్ర--2026' ద్వైపాక్షిక నౌకా విన్యాసాల్లో పాల్గొనేందుకు భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ సహ్యాద్రి అక్టోబర్ 10న రష్యాలోని వ్లాదివోస్తోక్‌కు చేరుకుంది. అక్టోబర్ 13 నుంచి 18 వరకు జరగనున్న ఈ విన్యాసాలు ఇరు దేశాల నౌకాదళాల మధ్య వృత్తిపరమైన అనుభవాల మార్పిడి, సముద్ర కార్యకలాపాల్లో సమన్వయం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి.
భారత ప్రభుత్వం ప్రతిపాదించిన 'మహాసాగర్' (ప్రాంతాల మధ్య భద్రత, అభివృద్ధి కోసం పరస్పర, సమగ్ర పురోగతి) దార్శనికతకు అనుగుణంగా ఐఎన్ఎస్ సహ్యాద్రి ఈ విన్యాసాల్లో పాల్గొంటోంది. భారత్--రష్యా మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న రక్షణ, సముద్ర భాగస్వామ్యాన్ని ఈ పర్యటన మరింత పటిష్ఠం చేయనుంది. 2025 డిసెంబర్ 4--5 తేదీల్లో జరిగిన 23వ భారత్--రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు ద్వారా సాధించిన పురోగతిని ముందుకు తీసుకెళ్లేందుకు కూడా ఇది అవకాశం కల్పిస్తుంది.
'ఇంద్ర--2026' విన్యాసాలు తొలుత నౌకాశ్రయ దశలో ప్రారంభమై, అనంతరం సముద్రంలో సమన్వయంతో నిర్వహించే కార్యకలాపాలతో కొనసాగనున్నాయి. ఇరు నౌకాదళాల మధ్య పరస్పర అవగాహన, కార్యాచరణ సమన్వయం, కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు వృత్తిపరమైన సమావేశాలు, వివిధ నౌకా విన్యాసాలు నిర్వహించనున్నారు. విన్యాసాలతోపాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరగనున్నాయి. వీటి ద్వారా ఇరు దేశాల నౌకాదళ సిబ్బంది పరస్పరం కలుసుకుని స్నేహబంధాలను బలోపేతం చేసుకోవడంతోపాటు ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంపొందించుకునే అవకాశం లభించనుంది.

# ఎల్‌నినో ప్రభావంతో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:**
ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో సాగునీటితో పాటు తాగునీటి అవసరాలను తీర్చడం కూడా సవాలుగా మారే అవకాశం ఉందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే పంటలు సాగు చేసిన రైతులకు ఎలాగైనా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయంలో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటలు సాగు చేయవద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందని పొంగులేటి తెలిపారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను కొంతవరకు అధిగమించవచ్చని అన్నారు. వ్యవసాయ అవసరాలతో పాటు ప్రజల తాగునీటి అవసరాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో విద్యుత్ వినియోగంపైనా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మేరకే విద్యుత్‌ను ఉపయోగిస్తూ పొదుపు పాటించాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీరు.. విద్యుత్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడం అందరి బాధ్యత అని మంత్రి పొంగులేటి చెప్పారు.

# కాంగ్రెస్ రాజకీయ నిరాశ బయటపడింది: బీజేపీ

- ఢిల్లీలో జనసమీకరణకు ఇతర రాష్ట్రాల కార్యకర్తలా?: ఎన్.వి. సుభాష్

**హైదరాబాద్, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):**
సుప్రీంకోర్టు వైపు సోమవారం నిర్వహించనున్న మార్చ్ కోసం కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల నుంచి కార్యకర్తలను తరలిస్తోందని తెలంగాణ బీజేపీ విమర్శించింది. అత్యున్నత న్యాయస్థానాన్ని ముట్టడించాలన్న రాహుల్ గాంధీ పిలుపు న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నమా అని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జి ఎన్.వి. సుభాష్ ప్రశ్నించారు.
ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో దశాబ్దాలపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశ రాజధానిలో పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతిపాదిత నిరసన కోసం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సుమారు 60 మంది పార్టీ సభ్యులతో న్యూఢిల్లీకి వెళ్తున్నట్లు వచ్చిన మీడియా కథనాలను ప్రస్తావించారు.దేశ స్వాతంత్ర్య సాధనకు నాయకత్వం వహించామని, ఆరు దశాబ్దాలకు పైగా దేశాన్ని పాలించామని చెప్పుకునే పార్టీ, ఢిల్లీలో నిరసనకు ఇతర రాష్ట్రాల నుంచి కార్యకర్తలను తీసుకురావాల్సి రావడం విడ్డూరమని సుభాష్ వ్యాఖ్యానించారు.
ఇటీవల కాంగ్రెస్, ఇండియా కూటమి మిత్రపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయానికి మార్చ్ చేపట్టేందుకు చేసిన ప్రయత్నాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఆకాశవాణి భవన్ వద్ద భద్రతా సిబ్బందితో రాహుల్ గాంధీ ఘర్షణకు దిగారని ఆరోపించారు. పోలీసులతో తోపులాటలు జరిగినట్లు వచ్చిన వార్తలు మీడియాలో విస్తృతంగా ప్రచారమయ్యాయని పేర్కొన్నారు.వివాదాస్పద అంశాలపై పార్లమెంట్‌లో చర్చించడానికి బదులుగా వీధుల్లో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని సుభాష్ ఆరోపించారు. ఇకపై సమస్యలను పార్లమెంట్‌లో కాకుండా వీధుల్లో తేల్చుకుంటామన్న సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్ వ్యాఖ్యలుగా వచ్చిన కథనాలను ప్రస్తావిస్తూ, ఇటువంటి వైఖరి రాజ్యాంగ సంస్థల పట్ల గౌరవంపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు.
"ఇది రాజ్యాంగం కంటే వీధి పోరాటానికే ప్రాధాన్యం ఇచ్చే ధోరణి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చర్చలకు, భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణకు నిర్దిష్ట వేదికలు ఉన్నాయి. రాజ్యాంగ సంస్థలపై ఒత్తిడి తెచ్చే సాధనాలుగా నిరసనలను మార్చకూడదు" అని ఆయన పేర్కొన్నారు.
ఢిల్లీ పోలీసులు విధించిన ఆంక్షలకు సంబంధించిన అంశాలను సుప్రీంకోర్టు ఇప్పటికే పరిశీలిస్తున్న సమయంలో, న్యాయస్థానం వైపు మార్చ్ నిర్వహించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. న్యాయస్థాన వ్యాఖ్యలపై చర్చించవచ్చని, అయితే నిరసనలు న్యాయ విచారణను ప్రభావితం చేసే ప్రయత్నాలుగా భావించే పరిస్థితి రాకూడదని అన్నారు.
బీజేపీ మద్దతుదారులను రాహుల్ గాంధీ పదేపదే 'అంధ భక్తులు'గా విమర్శించడాన్ని సుభాష్ తప్పుబట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలన, విధానాలపై విశ్వాసం ఉంచేవారిని అలా కొట్టిపారేయలేమన్నారు. కాంగ్రెస్ తన సంస్థాగత బలాన్ని, రాజకీయ విధానాన్ని సమీక్షించుకోవాలని సూచించారు. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికి చర్చ, జవాబుదారీతనం, సంస్థల పట్ల గౌరవం అవసరమని పేర్కొన్నారు.

# గుడిసె లేని తెలంగాణ నిర్మాణమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేసి నల్లగొండ జిల్లా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

**నల్లగొండ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:**
గుడిసె లేని తెలంగాణ నిర్మాణమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యమని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించడంతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.
ప్రజా ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యాన్ని ముఖ్యమంత్రి, తాను కూడా తింటున్నామని మంత్రి చెప్పారు. గతంలో కేసీఆర్, కేటీఆర్ సన్న బియ్యం తింటూ ప్రజలకు దొడ్డు బియ్యం పెట్టేవారని విమర్శించారు.



### ఎల్‌నినోతో కరువు పరిస్థితులు

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, వర్షాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి పేర్కొన్నారు. మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టిన తనకు రైతుల కష్టాలు తెలుసని అన్నారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గిన నేపథ్యంలో తాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అధికారులతో చర్చించి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం

గత పదేళ్లలో కేసీఆర్‌కు కుర్చీపై ఉన్న ధ్యాస తప్ప ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న శ్రద్ధ లేదని మంత్రి విమర్శించారు. అప్పట్లో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో పులిచింతల ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు మూడో పంటకు నీటిని తరలిస్తున్న సమయంలో తాను అడ్డుకున్నానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గుర్తుచేశారు.

### రెండేళ్లలో సొరంగం పూర్తి చేస్తాం

రాబోయే రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తి చేసి నల్లగొండ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కృష్ణా నది జలాలతో నల్లగొండ జిల్లా ప్రజల కాళ్లు తడుపుతానని మాట ఇస్తున్నానన్నారు. జిల్లా రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. నీటి లభ్యత, ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి అవసరాలపై అధికారులతో చర్చించి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# శాంతినికేతన్ లో బతుకమ్మ సంబరాలు

**హయత్ నగర్, ట్రైనెట్ న్యూస్ 11:**





బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని శాంతినికేతన్ టాలెంట్ స్కూల్ చైర్మన్ జి. రాధాకృష్ణ అన్నారు. ఆదివారం శాంతి నికేతన్ టాలెంట్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఝాన్సీ, డీన్ ఫణిశ్రీ ప్రభంజని, ప్రిన్సిపల్ స్వరూప, ఆఫీస్ ఇంచార్జ్ మమత, ఇంచార్జ్ లు చందర్, శివ కృష్ణ, సౌమ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కోల్పోయిన బాధితులను మీ ముందుకు తీసుకొస్తా..

**తేదీ, సమయం చెప్పండి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్**
**ఓట్ల తొలగింపుపై సమాధానం చెప్పాలి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లపై విచారణ జరపాలి**
**ఓటు బచావో -- దేశ్ బచావో.. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం"**
**-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:** ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కుకు అన్యాయం జరగకూడదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓటు హక్కు కోల్పోయిన బాధితులు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు ఆయన సవాల్ విసిరారు. ఓటు హక్కు కోల్పోయామని ఆందోళన చెందుతున్న బాధితులను, వారి ఆధారాలతో సహా తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, అందుకు తేదీ, సమయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణలో ఏవైనా తప్పులు జరిగితే వాటిని సరిదిద్దేందుకు అన్ని పార్టీలు సహకరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడేందుకు బీజేపీ కార్యకర్తలు కూడా భాగస్వాములు కావాలని రామచంద్రరావు పిలుపునిస్తే ప్రజాస్వామ్యానికి మేలు జరిగేదని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణపై జరుగుతున్న ఆందోళనలను తప్పుబడుతూ, ఓటు హక్కు కోల్పోయిన వారు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించడం సరికాదని వ్యాఖ్యానించారు.

**బాధితులను ఆధారాలతో సహా తీసుకొస్తా**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు తన సవాల్‌ను స్వీకరించి తేదీ, సమయం ప్రకటించాలని మంత్రి కోరారు. పోలీసు బలగాలను వినియోగించి అరెస్టులు చేయించడం కాకుండా, ఓటు హక్కు కోల్పోయినట్లు చెబుతున్న బాధితుల సమస్యలను పరిశీలించాలని సూచించారు. ఆధారాలతో సహా బాధితులను తన ముందుకు తీసుకొస్తానని స్పష్టం చేశారు. తన ఓటు



విషయంలోనూ సమస్య ఎదురైందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. తన తండ్రి పేరు సత్తయ్య, సత్యనారాయణ గౌడ్ వంటి పేర్లలో ఉన్న వ్యత్యాసాలను సాకుగా చూపి, ఆధారాలు చూపించకపోతే తన ఓటును తొలగించే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ఇలాంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని అన్నారు.

**ఓట్ల తొలగింపుపై స్పష్టత ఇవ్వాలి**

దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లు, రాష్ట్ర రాజధానిలో 40 లక్షల ఓట్లు, తెలంగాణలో 70 లక్షల ఓట్లు సవరణ పేరుతో తొలగిపోయాయని మంత్రి ఆరోపించారు. ఓటర్ల జాబితాలో ఎన్ని ఓట్లు తొలగించారు? వాటిలో అనర్హులైనవారి ఓట్లు ఎన్ని? అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగించబడ్డాయా? అనే అంశాలపై స్పష్టమైన వివరాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లపై ఆరోపణలు**

బీజేపీకి వ్యతిరేకంగా ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ఓట్లు తొలగించబడ్డాయని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదలు, వృద్ధులు, నిరక్షరాస్యులు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆధార్ వంటి గుర్తింపు పత్రాలు ఉన్నప్పటికీ ఇతర ఆధారాలు సమర్పించాలని కోరితే సామాన్య ప్రజలు తమ హక్కును ఎలా కాపాడుకోవాలో ఎన్నికల సంఘం స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని సూచించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఓటరు నమోదు, ఆధారాల సమర్పణకు సంబంధించిన అంశాలపై ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలను కూడా పరిశీలించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రముఖులకే ఓటరు నమోదు, గుర్తింపు పత్రాల సమర్పణ విషయంలో ఇబ్బందులు ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏమిటనే ప్రశ్న ఉత్పన్నమవుతోందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్నికల వ్యవస్థ తేలికగా తీసుకోకూడదని అన్నారు. ఓటు హక్కు అనేది కేవలం గుర్తింపు మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్యంలో పౌరుల భాగస్వామ్యానికి కీలకమైన హక్కు అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే సరిదిద్దాలని, అయితే ఆ ప్రక్రియలో అర్హులైన పౌరులు తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు.

**'ఓటు బచావో -- దేశ్ బచావో' నినాదంతో ఉద్యమం**

ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రశ్నించే వారిని అవమానించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి అన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా తన హక్కును కోల్పోకూడదన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఓటు బచావో -- దేశ్ బచావో, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి -- రాజ్యాంగాన్ని కాపాడండి"లిలి అనే నినాదంతో ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో పారదర్శకతకు చర్యలు తీసుకోవాలని, ఓటు హక్కు కోల్పోయినట్లు చెబుతున్న బాధితులకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# విశాఖలో పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**లైసెన్సుల ఉల్లంఘనలు, అధిక ధరల వసూళ్లపై ఆరా..**
**నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరికలిలి**

**విశాఖపట్నం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:** నగరంలో పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లలో నిబంధనల ఉల్లంఘనలను అరికట్టడం, ప్రజల భద్రతను పరిరక్షించడమే లక్ష్యంగా విశాఖ సిటీ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ ఆదేశాల మేరకు అక్టోబర్ 10 రాత్రి నగరవ్యాప్తంగా ఏకకాలంలో ఈ తనిఖీలు చేపట్టారు. మొత్తం 93 మంది పోలీసు సిబ్బందితో 31 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వివిధ పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు.

**పలు నిబంధనల ఉల్లంఘనలు గుర్తింపు**

ఈ తనిఖీల్లో పలు సంస్థల్లో వివిధ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా మద్యం విక్రయాల్లో గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ) కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. అలాగే కొన్ని సంస్థల్లో ఫుడ్,



ట్రేడ్, లేబర్ లైసెన్సులు లేకపోవడం, వాణిజ్య వంటశాలల్లో గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్లను ఉపయోగించడం వంటి అంశాలను పరిశీలించారు.

మరికొన్ని సంస్థల్లో అగ్నిమాపక భద్రతకు సంబంధించిన అనుమతులు లేకపోవడం, పార్కింగ్ సౌకర్యాల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. అనుమతించిన సమయం ముగిసినప్పటికీ కార్యకలాపాలు కొనసాగిస్తున్న సంస్థలపైనా పోలీసులు దృష్టి సారించారు.

**నిబంధనలు పాటించాల్సిందే**

తనిఖీల సందర్భంగా గుర్తించిన లోపాలను సరిదిద్దుకోవాలని సంబంధిత సంస్థల యాజమాన్యాలకు పోలీసులు సూచించారు. లైసెన్సు నిబంధనలు, భద్రతా ప్రమాణాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా విభాగాలకు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

**సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి**

నగరంలో అక్రమ కార్యకలాపాలను నియంత్రించడం, పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లలో ప్రజల భద్రతను నిర్ధారించడం ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశమని విశాఖ సిటీ పోలీసులు స్పష్టం చేశారు. ఎక్కడైనా అక్రమ కార్యకలాపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఫిర్యాదులు, సమాచారాన్ని అందించేందుకు నగర పోలీస్ కమిషనర్ వ్యక్తిగత నంబర్ లి7995095799లిను సంప్రదించవచ్చని తెలిపారు. సమాచారం అందించే వారి వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతామని విశాఖ సిటీ పోలీసులు పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్ నుంచి బంగారం అక్రమ రవాణాపై డీఆర్ఐ ఉక్కుపాదం

**రూ.11.50 కోట్లకు పైగా విలువైన 7.8 కిలోల బంగారం స్వాధీనం.. ఆరుగురి అరెస్టు**

**న్యూ ఢిల్లీ, అక్టోబరు 11 (ట్రైనెట్ న్యూస్):** బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి బంగారం అక్రమ రవాణా చేస్తున్న ముఠాలపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) చర్యలు ముమ్మరం చేసింది. నిఘా సమాచారం ఆధారంగా అక్టోబరు 8, 9 తేదీల్లో తూర్పు ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో రూ.11.50 కోట్లకు పైగా విలువైన సుమారు 7.8 కిలోల విదేశీ మూలాలున్న బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. ఈ కేసుల్లో ఆరుగురిని అరెస్టు చేసింది. సరిహద్దు ప్రాంతాల నుంచి కోల్‌కతాకు బంగారాన్ని తరలించేందుకు ముఠాలు రోడ్డు, రైల్వే మార్గాలను వినియోగిస్తున్నట్లు వెల్లడైంది.

బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలోని బాన్‌పూర్ నుంచి కోల్‌కతా వైపు వెళ్తున్న కారును డీఆర్ఐ అధికారులు డాంకుని టోల్‌ప్లాజా వద్ద అడ్డుకున్నారు. కారులో ప్రయాణిస్తున్న నలుగురిని, వాహనాన్ని తనిఖీ చేయగా సుమారు రూ.10 కోట్ల విలువైన 6.8 కిలోల బరువున్న 50 బంగారు కడ్డీలు




Gold seized by DRI Kolkata in the operations

లభించాయి. వాటిలో కొన్ని బంగారు బిస్కెట్లపై విదేశీ గుర్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

బంగారాన్ని చట్టబద్ధంగా కలిగి ఉన్నట్లు నిరూపించే పత్రాలను నిందితులు సమర్పించలేకపోయారు. బంగ్లాదేశ్ మీదుగా విదేశీ బంగారాన్ని భారత్‌లోకి అక్రమంగా తరలించడంలో తమ ప్రమేయాన్ని వారు వాంగ్మూలాల్లో అంగీకరించినట్లు డీఆర్ఐ తెలిపింది. అరెస్టయిన నలుగురిలో బాన్‌పూర్ సరిహద్దు ప్రాంతంలో పనిచేస్తున్న స్మగ్లింగ్ ముఠా ప్రధాన సూత్రధారి కూడా ఉన్నాడు.

అదే రోజు పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా టౌన్, న్యూ జల్‌పాయిగురి రైల్వే స్టేషన్లలో రైళ్లలో ప్రయాణిస్తున్న ఇద్దరిని డీఆర్ఐ బృందాలు తనిఖీ చేశాయి. వారి వద్ద నుంచి సుమారు రూ.1.5 కోట్ల విలువైన ఒక కిలో విదేశీ మూలాలున్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నాయి. బంగారాన్ని చట్టబద్ధంగా కొనుగోలు చేసినట్లు ఆధారాలు చూపించలేకపోవడంతో ఇద్దరినీ అరెస్టు చేశాయి. గాజులు, కడ్డీల రూపంలో ఉన్న ఈ బంగారాన్ని త్రిపురలోని భారత్--బంగ్లాదేశ్ సరిహద్దు మీదుగా అక్రమంగా తరలించిన బంగారంతో తయారు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాలతోపాటు ఈశాన్య ప్రాంతాన్ని కోల్‌కతా వంటి ప్రధాన మార్కెట్లతో అనుసంధానించే రోడ్డు, రైల్వే మార్గాలు బంగారం అక్రమ రవాణాకు వినియోగిస్తున్నట్లు ఈ చర్యలు స్పష్టం చేశాయి. నిఘా ఆధారిత దాడులు, సమన్వయ చర్యల ద్వారా వ్యవస్థీకృత స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లను నిర్వీర్యం చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు డీఆర్ఐ పేర్కొంది.

## మహాశక్తి' ఆలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**తొలిరోజు బాలా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారి దర్శనంలి**
**ధ్వజరోహణ మహోత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:** కరీంనగర్ శ్రీ మహాశక్తి ఆలయంలో విజయ దశమి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. ఆలయాన్ని పూలతో సుందరంగా ముస్తాబు చేశారు. నవరాత్రుల తొలిరోజున అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి (శైలపుత్రి) రూపంలో సూర్యప్రభ అలంకరణ చేశారు. బాలా త్రిపుర సుందరీ దేవి అవతారం శక్తి, జ్ఞానం, ధైర్యం, నిర్మలత్వానికి ప్రతీక. శరన్నవరాత్రుల ఆరంభంలో ఈ బాలరూపాన్ని ఆరాధించడం ద్వారా



దైవభక్తితోపాటు మంచి విలువలను జీవితంలో ఆచరించాలనేది సందేశం. బాలా త్రిపుర సుందరీ దేవి ఆరాధన మనిషిలోని నిర్మలత్వాన్ని మేల్కొలిపి, జ్ఞానమార్గంలో నడిపిస్తుందని భక్తుల విశ్వాసం. దుర్గమ్మ అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమివ్వడం భక్తులకు కనువిందు చేసింది. తొలిరోజు వేలాది భక్తులతో శ్రీ మహాశక్తి దేవాలయం కిటకిటలాడింది. ఉదయం 11 గంటలకు ధ్వజరోహణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయాన్ని దర్శించుకున్న వేలాది మంది భక్తులు, ముఖ్యంగా భవానీ దీక్షాపరులకు ఆలయ నిర్వాహకులు మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందించారు. నవరాత్రులు ముగిసే వరకు భోజనం, అల్పాహారం అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

మరోవైపు ఈరోజు నుండి నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజు సాయంత్రం బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ 'శ్రీ భాగవత వైభవం'పై ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్న ఆలయ నిర్వాహకులు తెలిపారు. అట్లాగే ప్రతిరోజు రాత్రి 9 గంటలకు అధ్యాత్మిక భావన, భక్తి పాటలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా "దాండియా" కార్యక్రమం నిర్వహించనున్నారు.

## దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే సహించం



**టీవీపీ హెచ్చరిక**

బోధన్ : దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే సహించేది లేదని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీవీపీ) బోధన్ డివిజన్ కమిటీ హెచ్చరించింది.ప్రభుత్వ సెలవుల నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, కోచింగ్ సెంటర్లు తరగతులు నిర్వహిస్తే అధికారులకు ఫిర్యాదు చేస్తామని డివిజన్ అధ్యక్షుడు మీసాలే నాగేష్ తెలిపారు.సెలవుల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి తేవద్దని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి మార్కెట్ చైర్మన్ రేసులో దారావత్ వినోద్ నాయక్

కారేపల్లి :సింగరేణి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రేసులో కారేపల్లి



మండలానికి చెందిన దారావత్ వినోద్ నాయక్ పేరు వినిపిస్తోంది.ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అనుచరుడిగా గుర్తింపు ఉన్న వినోద్ నాయక్‌కు పదవి దక్కుతుందా అనే చర్చ స్థానికంగా జరుగుతోంది. అయితే అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.ప్రజా సమస్యల పరిష్కారంలో, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటున్న ఆయనకు అవకాశం వస్తే రైతు సమస్యలకు ప్రాధాన్యం ఇస్తారని అనుచరులు భావిస్తున్నారు. తుది నిర్ణయం పార్టీ నాయకత్వం తీసుకోవాల్సి ఉంది.

## ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆర్థిక సాయం అందజేత



వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన శ్యామల ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజు మరణించారు ఈ విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళల భద్రత, సాధికారతే లక్ష్యం - ఉమెన్ సేఫ్టీ బైక్ ర్యాలీలో మనశ్విని

హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన 'శ్రీ పవర్ ఉమెన్ సేఫ్టీ బైక్ ర్యాలీ'లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ కుమార్తె మనశ్విని మంత్రులతో కలిసి పాల్గొన్నారు.మహిళల భద్రత, ఆత్మవిశ్వాసం, సాధికారతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకు సాగాలని, వారికి సురక్షిత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత కుటుంబం, సమాజం, ప్రభుత్వంపై ఉందని ర్యాలీ సందేశమిచ్చింది.ఈ కార్యక్రమంలో మనశ్విని పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా



# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం విజయదశమి ప్రారంభం సందర్భంగా ప్రత్యేక అద్భుత అన్నదానం

- **ఆర్కే హెల్పింగ్ హాండ్స్ ఎన్.ఆర్.ఐ, కువైట్ వారి బృందం**




భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆర్కే హెల్పింగ్ హాండ్స్( ఎన్.ఆర్.ఐ) కువైట్ వారి బృందం అద్భుతమైన ప్రత్యేకమైన మహా అన్నసంతర్పణం ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చారు 11/10/2026 న విజయదశమి ప్రారంభం సందర్భంగా మూడు పూటలా అన్నసంతర్పణం ఆదివారం స్పెషల్ అన్నదాన కార్యక్రమం జరిపించారు ఆశ్రమం బృందం ప్రత్యేకంగా తెలిపారు గత ఐదు సంవత్సరముల నుండి ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో ఒక భాగమై నిత్య అన్నదాత గా మొదట గా పేరు లికింపబడిన ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం విజయదశమి ప్రారంభం సందర్భంగా అద్భుతమైన మహోన్నతమైన ప్రత్యేక అన్న సంతర్పణం మూడు పూటలా జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్న ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య పత్రికా రంగానికి తెలిపారు దారిన వెళ్లే బాటసారిలు దారిన వెళ్లే చిరు వ్యాపారులు చుటుపక్క ప్రాంతాల వారు ఆకలి తీర్చుకోవాలి అనుకున్న ప్రతి ఒక్కరు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం అన్న సంతర్పణము లో పాల్గొని అందరూ ఆకలి తీర్చుకునే గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా కల్పించారు ఆకలి తీర్చుకున్న వారు తెలిపారు.

# మొగల్తూరులో ప్రారంభమైన దేవీ నవరాత్రులు

- **తొమ్మిది రకాల బహుమతులతో ప్రత్యేక ఆకర్షణ**
- **టోకెన్ ప్రారంభ ధర రూ.100**




మొగల్తూరు మండలంలో దేవీ నవరాత్రుల సందడి ప్రారంభమైంది. నవరాత్రుల సందర్భంగా భక్తులను ఆకట్టుకునేలా నిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. దేవీ నవరాత్రులలో భాగంగా 9 రకాల బహుమతులను అందుబాటులోకి తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రతి ఎట లాగానే మొదటి బహుమతిగా యూనికార్న్ బండి, రెండో బహుమతిగా గోద్రెజ్ ఫ్రిడ్జ్, మూడవ బహుమతిగా వాషింగ్ మిషన్, నాలుగో బహుమతిగా 32 ఇంచుల టీవీ, ఐదవ బహుమతిగా సైకిల్, ఆరవ బహుమతిగా హోమ్ థియేటర్, ఏడవ బహుమతిగా స్టాండ్ ఫ్యాన్, ఎనిమిదవ బహుమతిగా గ్రైండర్, తొమ్మిదవ బహుమతిగా మిక్సీ ప్రకటించారు. టోకెన్ ప్రారంభ ధర రూ.100గా నిర్ణయించారు. ఈ టోకెన్లు ఆలయ కమిటీ సభ్యుల దగ్గర అందుబాటులో ఉంటాయని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. నవరాత్రులు తొమ్మిది రోజులు టోకెన్ పంపిణీ యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కమిటీ సభ్యుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు.

# నిర్వాహక్ దళ్ సభ్యునిగా చిక్కాల వాసుకు అవకాశం

- **ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిక్కాల వాసు**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నరసాపురం నియోజకవర్గం నుంచి నిర్వాహక్ దళ్ సభ్యునిగా చిక్కాల వాసుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన చిక్కాల వాసు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు, బాధ్యతలు అప్పగించినా అంతఃకరణ శుద్ధితో, అంకితభావంతో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నానని చిక్కాల వాసు తెలిపారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్ర మహోత్సవములు



మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో
దసరా మహోత్సవంలో భాగంగా ఆనంద ఆశ్రమంలో మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా శ్రీ ఈశ్వరి మహదేవి దర్శనమిచ్చారు ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారికి అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చన సామూహిక కుంకుమ పూజ నిర్వహించి పంచభక్ష పరమాణాలు నైవేద్యంగా సమర్పించి మహిళలచే సామూహిక హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంనారు వచ్చిన భక్తులకు ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ తీర్థ ప్రసాదములు అంద చేశారు ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులు సముద్రాల ఓబులు రేణుక దంపతులు వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు రెండవ రోజు వేద గాయత్రీ దేవిగా శ్రీ ఈశ్వరీమహాదేవి దర్శనమిస్తుందని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు

# పల్నాడు జిల్లా జడ్పీ ఛైర్మన్ గా శివారెడ్డి కి అవకాశం కల్పించాలి : రొండి ఆంజినేయులు





మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కుర్రి పున్నారెడ్డి కుమారుడు, సౌమ్యుడు, అందరి కష్ట సుఖాలను సంయమనంతో పరిష్కరించే వాడు కుర్రి శివారెడ్డి కి అధిష్టానం పల్నాడు జిల్లా జడ్పీ ఛైర్మన్ గా అవకాశం కల్పించాలని వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంఛార్జ్ రొండి ఆంజినేయులు (ఎంఏ, ఎల్ఎల్ బి) కోరారు.

# ద్వారకాతిరుమలలో రూ.42 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారకాతిరుమల గ్రామ పంచాయతీలో మంజూరైన రూ.42 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎన్డీఏ కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య అధ్యక్షుడు ఇమ్మడి రత్నాజీ, మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,మండల యువ నాయకుడు మొగతడకల ఓంప్రకాష్, మండల జనసేన అధ్యక్షుడు దాకారపు నరసింహమూర్తి,గ్రామ పార్టీ అధ్యక్షుడు పాకనాటి శేషుబాబు, గ్రామ ఉపాధ్యక్షుడు గువ్వల మావుళ్ళు రావు, గ్రామ జనసేన అధ్యక్షుడు కోట అంజిబాబు, గోరంట్ల చంద్రం, వీర మహిళ మానుబోలు అరుణ, బొండాడ సత్తిబాబు, కొయ్య శివకుమార్, కోపల్లి గోపి, బొండాడ స్వామి, కొల్లి సుభాష్ స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన కోఆర్డినేషన్ సభ్యుడిగా గుడిసె శివకృష్ణ

గోపాలపురం నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేషన్ నిర్వాహక దళ్ సభ్యుడిగా జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుడిసె శివకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థుల గెలుపునకు తన వంతు కృషి చేస్తానని శివకృష్ణ తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు, నియోజకవర్గ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# ప్రతి ఒక్కరూ జర ఆలోచించండి : ఆలేటి వాసు



ఎమ్మెల్యే కొడుకు మళ్లీ ఎమ్మెల్యే అవుతాడు, ఎంపీ కొడుకు మళ్లీ ఎంపీ అవుతాడు, చివరికి సర్పంచ్ కొడుకు కూడా మళ్లీ సర్పంచ్ అవుతాడు. కానీ ఓటు వేసే ఓటరు కొడుకు మాత్రం మళ్ళీ ఓటరు గానే మిగిలిపోతున్నాడు. ఇదెక్కడి న్యాయం.. ఈ సంస్కృతి మారాలని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ 6వ వార్డు ఇంఛార్జ్ ఆలేటి వాసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరూ జర ఆలోచించండి అని కోరారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తకోటి...



మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు ఆదివారం వేలాది మంది భక్తులు బారులు తీరి పోటెత్తారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. ఎండల్లో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా వేడిమి నుంచి కాపాడేందుకు క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటివి ఏర్పాటు చేశారు.

# వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...



భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...





**సుబ్రహ్మణ్యం. అక్టోబర్. 11.**

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# నెల్లూరుని దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి నారాయణ

- 237 కోట్లతో నగర నయా లుక్.. శరవేగంగా అభివృద్ధి పనులు
- గత పాలకుల నిర్లక్ష్యంపై మంత్రి నారాయణ ధ్వజం
- 2027 జూన్ 12 నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి





నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారాయణ.. పాఠశాలల ఆధునీకరణ, రోడ్ల నిర్మాణం, తాగునీటి ప్రాజెక్టులపై కీలక ప్రకటనలు చేశారు. 2027 జూన్ నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి, నెల్లూరును దోమలు లేని నగరంగా మారుస్తామని స్పష్టం చేశారు. 15వ డివిజన్ పరిధిలోని సర్వేపల్లి కాలువ కట్టపై 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు రాష్ట్ర మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. అనంతరం 51వ డివిజన్ సుబేదారుపేటలో ఆధునిక హంగులతో నిర్మించనున్న పాఠశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. బాజీ తోటలోని ప్రైమరీ స్కూల్‌ను స్వయంగా పరిశీలించిన మంత్రి, విద్యార్థుల సౌకర్యార్థం అదనపు భవనాలను తక్షణమే నిర్మించాలని అధికారులను్‌స్త్ర. మంత్రి పర్యటన సందర్భంగా స్థానికులు, కూటమి నాయకులు ఆయనకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూగత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. 'నాడు-నేడు' పేరుతో అరకొర పనులు చేసి వదిలేశారని మండిపడ్డారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తొలివిడతలో 23 స్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. భారతదేశంలోనే నెల్లూరు నగరాన్ని ఒక రోల్ మోడల్‌గా నిలుపుతామన్నారు. పాఠశాలల ఆధునీకరణకు సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగరంలో రోడ్ల మరమ్మతులు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామన్న మంత్రి, హ్యామ్ ప్రాజెక్ట్ కింద నెల్లూరు అభివృద్ధికి ముఖ్యమంత్రి 237 కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో రోడ్లు, పార్కులు, సెంట్రల్ డివైడర్లు, ఐలాండ్ల అభివృద్ధి పనులతో పాటు బ్యూటిఫికేషన్ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యూజీడీ, తాగునీటి సరఫరా, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. 2027 జూన్ 12 నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తిగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. నెల్లూరును దోమలు లేని నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా, ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత,డిఈఓ బాలాజీ రావు,ఈఓ తిరుపాల్,ఎస్ఈ జానీ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,నగరపార్టీ అధ్యక్షులు మామిడాల మధు,రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు,డివిజన్ టీడీపీ నాయకులు పెంచల్ చౌదరి,అంచూరి శ్రీనివాసులు నాయుడు,కమతం ప్రశాంత్ కుమార్,క్లస్టర్ జోసెఫ్,స్థానిక జనసేన నేత సనత్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి ఆలయ పునః నిర్మాణానికి రూ 11 లక్షల విరాళం

- త్వరలోనే దాతల సహకారంతో శ్రీదుర్గాలక్ష్మి అమ్మవారి గుడి పునర్నిర్మాణం
- ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ





భీమవరం డిఎన్నార్ కళాశాల రోడ్డులోని శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి గుడి పునః నిర్మాణానికి భక్తిభావంతో దాతలు ముందుకు రావాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఓఎన్ జిసి ఉద్యోగి బాదం శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు ఆలయ పునః నిర్మాణం నిమిత్తం రూ 10 లక్షల విరాళాన్ని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెన్మెత్స రమేష్ రాజు, కార్యదర్శి భీమాల శ్రీరామూర్తిలకు అందించారు. అదే విధంగా పట్టణానికి చెందిన వడ్డీ సుబ్బారావు వారి కుమారుడు శ్రీకాంత్ రూ 1,00,116 లను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అద్వితీయమని, సుమారు రూ 4 కోట్లతో శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. భక్తులు దాతల సహకారంతో ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్ధసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, పళ్ళ ఏసుబాబు, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, కలిదిండి వినోద్ వర్మ, యలమంచిలి శ్రీనివాస్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, నాని, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# :కొండలమ్మ శరన్నవరాత్రి మహోత్సవాలకు కలశ స్థాపన చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము....
- అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి....
- గుడివాడ, రాష్ట్ర అభివృద్ధిలో అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలి....
- ప్రజలందరూ నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధల నడుమ సంతోషంగా జరుపుకోవాలి...
- సీజీఎఫ్ నిధులతో నిర్మించిన కాలక్షేప మండప భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాము...



కృష్ణాజిల్లాలో ప్రసిద్ధి చెందిన గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ నిర్వహించిన ఈ వేడుకలకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నిర్ణీత ముహూర్తానికి కలశ స్థాపన చేశారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాము అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అమ్మవారి శేష వస్త్రాలు, అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నిధులతో నిర్మించిన కాలక్షేప మండప భవనాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ధార్మిక సమావేశాలు నిర్వహించేందుకు ఈ మండపం ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..కృష్ణాజిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయం ఎంతో ప్రాశస్త్యం కలిగిన పుణ్యక్షేత్రమని, ఇక్కడ నిర్వహించే ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించడంతోపాటు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపుతాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గుడివాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి మహోత్సవాలను భక్తులంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అమ్మవారి కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. నవరాత్రి వేడుకల్లో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు మండల టిడిపి పోలవరపు వెంకటరావు, కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, ఈవో ఆకుల కొండలరావు, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహనరావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, పెన్నేరు రమేష్, పెద్దిపోయిన రాజు, బొప్పన శివప్రసాద్,సుబ్బారెడ్డి, తోట మల్లి, వల్లభనేని సుబ్బారావు,అట్లూరి స్వరూప్,గోవాడ శివ,కంచర్ల ప్రకాష్,జోజి,అబ్దుల్ సత్తార్, కళ్యాణపు నవాబు, ఈడే కృష్ణ, తూము పద్మజ, ఏడుకొండలు, మరియు ఆలయ కమిటీ సభ్యులు...జనసేన నాయకులు:- తోట చిన్నారి, అడపా బాబి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రులు వేడుకల్లో పాల్గొన్న కొవ్వలి నాయుడు





దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకుని నరసాపురం పట్టణం 1వ వార్డు లాక్‌పేట్‌లో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. జగన్మాత అనుగ్రహంతో నరసాపురం ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణానికి చేరుకున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడు కి ఉత్సవ కమిటీ సభ్యులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా

# జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘము లిమిటెడ్.,

## చైర్మన్ దళిత నేతలతో ఆత్మీయ సమావేశం

ఆదివారం మధ్యాహ్నం 2:00 గం×× లకు డా. ఉండవల్లి శ్రీదేవి , ఛైర్ పర్సన్, మాదిగ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ షెడ్యుల్డ్ కులముల సేవా సహకార సంఘము, అమరావతి వారు నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా నెల్లూరు జిల్లా దళిత నేతల తో ఆత్మీయ సమావేశము మరియు కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశము నిర్వహించెదరు మరియు ఇతర కార్యకమాలకు విచ్చేయుచున్నారు కావున పై సమావేశమునకు తప్పక హాజరు కావలసినధిగా కోరడమైనది.

# అక్రమ కలపతో కూడిన వాహనం స్వాధీనం

**కొయ్యలగూడెం మండలం గవరవరం సమీపంలో పట్టుబడిన అక్రమ కలప వాహనం.**





ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని అక్రమ కలప తో వెళుతున్న బొలెరో వాహనాన్ని అటవీ శాఖ అధికారులు దినేష్ , వెంకన్న బాబు, కృష్ణ , స్వాధీనం చేసుకున్నారు, గవరవరం సమీపంలో ఏడు టేకు జాతి దిమ్మలతో కొయ్యలగూడెం వైపు వస్తుండగా వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. కలపతో సహా వాహనాన్ని కన్నాపురం రేంజ్ కార్యాలయానికి తరలించారు. కాగా అక్రమ కలప విలువ లెక్కించాల్సి ఉందని అయితే చాగల్లు సమీపంలో సంచరిస్తున్న పెద్దపులిని బంధించే పనిలో ఉన్నామని వివరాలు సోమవారం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

## గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటిమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ..



గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటిమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల తొలిరోజు....శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారులిఉత్సవాల రెండో రోజు సోమవారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో.... అమ్మవారి భక్తులకు దర్శనమీస్తారని ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, ఈవో కందుల గోపాలరావు తెలిపారు

## శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం)లో...

శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం)లో... శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు....ఉత్సవాల రెండో రోజు సోమవారం శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ నేరుసు సుభాష్ చంద్రబోస్, ఈవో కందుల గోపాలరావు తెలిపారు



# నార్వే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో 'దహిణి ది విచ్' చిత్రానికి గాను జేడీ చక్రవర్తికి ఉత్తమ నటుడు పురస్కారం

విలక్షణ నటుడు జేడీ చక్రవర్తి నటించిన 'దహిణి ది విచ్' చిత్రానికి మరో అంతర్జాతీయ పురస్కారం లభించింది. కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌కు ధీటుగా నిర్వహించే నార్వే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో 'దహిణి ది విచ్' చిత్రానికి గాను జేడీ చక్రవర్తికి ఉత్తమ నటుడు పురస్కారం లభించింది. ప్రపంచవ్యాప్తంగా 150 నామినేషన్స్ రాగా బెస్ట్ లీడ్ యాక్టర్ కేటగిరీలో జేడీ చక్రవర్తికి ఈ అవార్డ్ రావడం గొప్ప విషయం.ఇప్పటికే ఎన్నో ఫిలిం ఫెస్టివల్స్ లో ఈ చిత్రం అనేక అవార్డ్స్ ను కైవసం చేసుకుంది. తాజాగా నార్వే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో 'దహిణి' ఉత్తమ చిత్రం అవార్డ్ ను సైతం దక్కించుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ప్రముఖ నటులు ఈ నామినేషన్ లో ఉండగ భారతీయ నటుడు జేడీ చక్రవర్తి కి ఈ అవార్డ్ దక్కడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా
జేడి చక్రవర్తి మాట్లాడుతూ .. 'ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన హేమాహేమీలు రూపొందించిన చిత్రాలతో పోటీపడి 'దహిణి' ఉత్తమ చిత్రం అవార్డ్ దక్కించుకోవడం భారతీయ చలనచిత్ర పరిశ్రమ కి గర్వ కారణం , అలానే దాదాపు 150 నామినేషన్లలో వరల్డ్ వైడ్ నటులు ఉండగా , బెస్ట్ లీడ్ యాక్టర్ అవార్డ్ నన్ను వరించడం నన్నెంతో ఆనందానికి గురి చేసింది. ఇలాంటి చిత్రాలు చాలా అరుదుగా వస్తుంటాయి, నన్ను నమ్మి ఈ క్యారెక్టర్ ను నా కిచ్చిన దర్శకుడు రాజేష్ టచ్ రివర్ కి, అలానే నార్వే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్



నిర్వాహకులకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నా' అని అన్నారు.
ఇంతకుముందు ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో పలు గౌరవాలు దక్కించుకుంది. ఆస్ట్రేలియా టైటాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, పసిఫిక్ బీచ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్, స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఎకో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ చిత్రం దాదాపు 18 అంతర్జాతీయ అవార్డులను కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. రాజేష్ టచ్ రివర్ దర్శకత్వం వహించిన 'దహిణి ది విచ్' సినిమాలో జేడీ చక్రవర్తితోపాటు.. తనిష్ఠ ఛటర్జీ, శ్రుతి జయన్ కీలకపాత్రలలో నటించారు. సునీతా కృష్ణన్, ప్రదీప్ నారాయణన్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు.

# సత్యదేవ్, రమ్య కృష్ణ, ఫరియా అబ్దుల్లా, శరత్ మరార్, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ 'ట్రయల్ అండ్ ఎర్రర్' పూజా కార్యక్రమంతో ఘనంగా ప్రారంభం





నిర్మాత శరత్ మరార్ నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సత్యదేవ్, ఫరియా అబ్దుల్లా, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సిరీస్ 'ట్రయల్ అండ్ ఎర్రర్' సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
కమల్ హాసన్ నటించిన స్టైలిష్ థ్రిల్లర్ 'చీకటి రాజ్యం'కు దర్శకత్వం వహించిన రాజేష్ సెల్వ ఈ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు.
విభిన్నమైన పాత్రల్లో తనదైన నటనతో ఆకట్టుకునే సత్యదేవ్.. ఈ సిరీస్ లో ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేస్తున్నారు. ఇందులో రమ్యకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. తనదైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో కథకు మరింత ఇంటెన్సిటీ తీసుకురానున్నారు. ఫరియా అబ్దుల్లా కూడా ఈ ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ఈ సిరీస్‌లో విరాజ్ అశ్విన్, చైతన్య కృష్ణ, వర్ష బొల్లమ్మ, యష్ పూరి, సంపత్ రాజ్, సుబ్బరాజు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.
నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణంలో, రాజేష్ సెల్వ దర్శకత్వంలో రూపొందుతున్న 'ట్రయల్ అండ్ ఎర్రర్'.. ప్రతిభావంతులైన నటీనటుల కలయికతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.
నటీనటులు: సత్యదేవ్, రమ్యకృష్ణ, ఫరియా అబ్దుల్లా, విరాజ్ అశ్విన్, చైతన్య కృష్ణ, వర్ష బొల్లమ్మ, యష్ పూరి, సంపత్ రాజ్, సుబ్బరాజు
సాంకేతిక బృందం:
నిర్మాత: శరత్ మరార్
బ్యానర్: నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్
రచన, దర్శకత్వం: రాజేష్ సెల్వ
పీఆర్వో: వంశీ–శేఖర్
GSC00970.jpg.jpeg
GSC00992.JPG.jpeg
Best regards,
PRO: Vamsi - Shekar
Contact: +91 9581799555 - +91 9949994977

# గ్యాంగ్‌స్టర్ మోడ్ యాక్టివేటెడ్!



ఇటీవలే 'ది ప్యారడైజ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు నాని. అందులో ఆయన రెండు జడలతో ఊర మాస్ లుక్‌లో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడాయన 'బ్లడీ రోమియో' కోసం పూర్తిగా స్టైలిష్ లుక్‌లోకి మారిపోయారు. 'ఓజీ' విజయం తర్వాత సుజీత్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా వచ్చే వారం నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా నానిపై ఫొటో షూట్‌ని పూర్తి చేశారు. దీనికి సంబంధించి ఓ ప్రత్యేక వీడియోను నెట్టింట పంచుకున్నారు. "గ్యాంగ్‌స్టర్ మోడ్ యాక్టివేటెడ్.. ఇంక రచ్చ రచ్చే" అంటూ దానికి ఓ ఆసక్తికర వ్యాఖ్యని జోడించారు. ఈ వీడియోలో నాని లుక్.. తన హెయిర్ స్టైల్ చూస్తుంటే మునుపెన్నడూ చూడని ఓ సరికొత్త స్టైలిష్ అవతారంలో సుజీత్ తనని చూపించనున్నట్లు అర్థమవుతోంది. ఇదొక వినూత్నమైన గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా ముస్తాబు కానుంది. నాని ఇందులో చెఫ్‌గా.. గ్యాంగ్‌స్టర్‌గా రెండు కోణాల్లో సాగే పాత్రలో అలరించనున్నారు. ఈ సినిమా సింహభాగం చిత్రీకరణ విదేశాల్లో జరగనుంది. ఇందులో ప్రీతి ముకుందన్ కథానాయికగా కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# 'కాస్ట్' టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. సినిమా సూపర్ డూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను: టీజర్ లాంచ్ ఈవెంట్ లో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు




వరుణ్ సందేశ్, గగన్ బాబు, సత్యం రాజేష్, రవి సోషల్ డ్రామా 'కాస్ట్'(ఝర్వ) ఇంటెన్స్ అండ్ గ్రిప్పింగ్ టీజర్ లాంచ్
వరుణ్ సందేశ్, గగన్ బాబు , సత్యం రాజేశ్, రవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సోషల్ డ్రామా 'కాస్ట్'. ఏకే జంపన్న రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. కశిక కపూర్, దివి వద్యా కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తిని పెంచిన చిత్ర బృందం తాజాగా ఇంటెన్స్ అండ్ గ్రిప్పింగ్ టీజర్‌ను లాంచ్ చేసింది.కుల వివక్ష అనే ప్రధాన ఇతివృత్తాన్ని పరిచయం చేస్తూ టీజర్ ప్రారంభమవుతుంది. అగ్రకులానికి చెందిన వారి ఇంట్లోకి తమకు ప్రవేశం లేదని ఓ తండ్రి తన కొడుకుకు చెప్పే సన్నివేశంతో కథలోని సామాజిక అంశాన్ని పరిచయం చేశారు. ఆ తర్వాత కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించే ఓ పోలీస్ అధికారి పాత్రను చూపించారు. గ్రామంలో వరుసగా జరిగే దారుణ హత్యలతో కథ మరింత ఉత్కంఠభరితంగా మారుతుంది. వరుణ్ సందేశ్, సత్యం రాజేశ్, నాగబాబు, రాజా రవీంద్ర, యాంకర్ రవి, దివి వద్యా పోషిస్తున్న కీలక పాత్రల తాలూకు గ్లింప్స్ టీజర్‌లో ఆకట్టుకున్నాయి.దర్శకుడు ఏకే జంపన్న సున్నితమైన సామాజిక అంశాన్ని ఎంచుకుని, దానికి డ్రామా జోడిస్తూ ఆసక్తికరమైన సోషల్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. కథను ముందుకు నడిపించడంలో ప్రతి పాత్రకూ ప్రాధాన్యం ఉన్నట్లు కనిపిస్తోంది.వరుణ్ సందేశ్ తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకోగా, పోలీస్ అధికారి పాత్రలో గగన్ బాబు పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. సత్యం రాజేశ్ తన పాత్రతో ఆసక్తిని



# 'వేట్టువం'లో శ్రుతి

"హల్లల్లల్లో.. హల్లో.." అంటూ ఇటీవలే 'పెద్ది' సినిమాలో రామ్‌చరణ్‌తో కలిసి స్టెప్పులేసి కుర్రకారుని ఉర్రూతలూగించారు నాయిక శ్రుతిహాసన్. పాత్రల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్న ఈ తార.. ప్రస్తుతం ప్రత్యేక పాటలు, భిన్నమైన కథలతో సినీప్రియుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడీ నేపథ్యంలోనే ఆమె మరో కొత్త పాత్ర కోసం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు పా.రంజిత్ 'వేట్టువం' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ఈ మధ్యే ప్రకటించిన సంగతి తెలిసిందే. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్న ఈ సినిమాలో తమిళ హీరో ఆర్య, శోభితా ధూళిపాళ్ల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇందులో అతిథి పాత్రలో తళుక్కున మెరువనున్నారట శ్రుతిహాసన్. ప్రస్తుతం ఆమె పాత్రకు సంబంధించిన చిత్రీకరణ జరుగుతోందని, త్వరలోనే ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించే అవకాశాలున్నాయని తమిళ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

# డెవిల్స్ అన్నీ ఇక్కడే ఉన్నాయ్



మలయాళ కథానాయకులు టొవినో థామస్, నస్లేన్ కె.గఫూర్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న సినిమా 'బ్యాచిలర్ పార్టీ డూ'. అమల్ నీరద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సౌబిన్ షాహిర్, కుంచకో బోబన్, షరపుద్దీన్ నటిస్తున్నారు. చందూ సలీంకుమార్, రజీషా విజయన్, జ్యోతిర్మయి కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా నవంబరు 19న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం తాజాగా టొవినో ఫస్ట్ లుక్ పోస్టర్లని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. 'డెవిల్స్ అన్నీ ఇక్కడే ఉన్నాయ్.. నరకం అంతా ఖాళీగా ఉంది' అనే వ్యాఖ్యల్ని జోడించింది. టొవినో ఓ పోస్టర్లో ఆయుధాలుగా గన్‌లు చేతపట్టి, మరో దాంట్లో భుజం మీద ఉడతతో సీరియస్ లుక్కుల్లో ఆకట్టుకుంటున్నారు. ఈ చిత్రాన్ని అమల్ నీరద్ ప్రొడక్షన్స్, ఫహాద్ ఫాజిల్ అండ్ ఫ్రెండ్స్, అన్వర్ రషీద్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# ఓ అమ్మాయిగా అర్థం చేసుకొని నటించారు



పెళ్లి పీటలపైకి ఎక్కిన ఓ అమ్మాయి మనసు కోణం నుంచి కథ చెప్పాలని చేసిన సినిమానే 'క్రేజీ కళ్యాణం' అన్నారు భద్రప్ప గాజుల. ఆయన దర్శకత్వంలో అనుపమ పరమేశ్వరన్, నరేశ్ వీకే, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డేమారి ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రమే 'క్రేజీ కళ్యాణం'. ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తుందీ చిత్రం. ఈ సందర్భంగా భద్రప్ప గాజుల శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ..

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
ఆరోగ్యం
తెలుగు దిన పత్రిక

సోమవారం అక్టోబర్ 12, 2026

www.trinetnews.com

# కనుకుర్తి లో అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు






స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దామరగిద్ద మండలం కానుకుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలను నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్,స్థానిక సర్పంచ్ ఎన్. నారాయణ,. దామరగిద్ద మండల విద్యాధికారి సురేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ లు ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను కానుకుర్తి గ్రామంలో నిర్వహించడం ఆనందించదగ్గ విషయం రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులకు కానుకుర్తిగ్రామంలో అన్ని వసతులు కల్పించారని ఏవైనా చిన్నచిన్న లోటుపాట్లు ఉన్న స్థానిక ఆర్గనైజర్లను సంప్రదించాలని కోరారు,వ్యాయమ ఉపాధ్యాయులు ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించి మన జిల్లాకు మంచిపేరు తీసుకొనిరావలని కోరారు.
ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో క్రీడలలో యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం తో పోటీలను ఇక్కడ నిర్వహించడానికి అందరం ముందుకు వచ్చాం అని అన్నారు.
స్థానిక సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ మా గ్రామంలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిచాలని ఉపాధ్యాయులు తెలిపినప్పుడు నేను అన్ని విధాలా సహకారం అందిస్తామని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సహకారం,మాజీ డీసీసీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి గారి తోడ్పాటుతో ఈ పోటీలు విజయవంతంగా నిర్మావహిస్తామని తెలిపారు.
స్థానిక కానుకుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ రెజ్లింగ్ పోటీలో పాల్గొనే క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలని గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నర్సిములు, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ యశోద,పేట సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటప్ప,సెక్రెటరీ బాలరాజు,వ్యాయమ ఉపాధ్యాయులు నర్సిములు, రత్నయ్య రామకృష్ణ రెడ్డి,రవి కుమార్,సాయినాథ్,శ్రీనివాస్,అనంత్ సేన,రాజశేఖర్, నర్సింహా,పర్వీన్ బేగం,వేణుగోపాల్,కృష్ణవేణి,నర్సింహారెడ్డి,రాజేష్ లు పాల్గొన్నారు.

# రామప్పకు ముప్పు తెచ్చే బొగ్గు గనులు వద్దు!

**రామప్ప దేవాలయం, చెరువును కాపాడాలి**
**మైనింగ్ ప్రతిపాదనలను విరమించుకోవాలి: బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న**



యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన చారిత్రక రామప్ప దేవాలయంతో పాటు రామప్ప చెరువుకు ముప్పు కలిగించే అవకాశం ఉన్న బొగ్గు గనుల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్య జంపన్న అన్నారు. రామప్ప పరిసర ప్రాంతాల్లో బొగ్గు గనుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.
కాకతీయుల అద్భుత శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలిచిన రామప్ప దేవాలయం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ చారిత్రక సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. దేవాలయంతో పాటు రామప్ప చెరువు కూడా చారిత్రక, పర్యావరణ పరంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని తెలిపారు.
బొగ్గు గనుల తవ్వకాలు, బ్లాస్టింగ్ కార్యకలాపాలు చేపడితే దేవాలయ నిర్మాణ భద్రత, చెరువు నీటి వనరులు, భూగర్భ జలాలు, పర్యావరణంపై ఎలాంటి ప్రభావం పడుతుందో ముందుగానే శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని కోరారు. చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమన్నారు.
మైనింగ్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని, ప్రతిపాదనల దశలోనే ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించి ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలని జంపన్న సూచించారు. నష్టం జరిగిన తర్వాత నివారణ చర్యలు చేపట్టడం కంటే, ముందుగానే ప్రమాదాలకు తావులేకుండా నిర్ణయాలు తీసుకోవడం మేలన్నారు.
తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రపంచ వారసత్వ సంపదను ప్రమాదంలోకి నెట్టకూడదని స్పష్టం చేశారు. పర్యావరణ, చారిత్రక వారసత్వ పరిరక్షణపై సమగ్ర అధ్యయనం చేయడంతో పాటు ప్రజలు, పర్యావరణవేత్తలు, చరిత్రకారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.
“రామప్పకు, రామప్ప చెరువుకు ముప్పు తెచ్చే బొగ్గు గనులు వద్దు. మైనింగ్ ప్రతిపాదనలను విరమించుకుని ప్రపంచ వారసత్వ సంపదను భావితరాలకు సురక్షితంగా అందించాలి” అని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.

# పేద గిరిజన విద్యార్థిని చదువుకు కేటీఆర్ భరోసా

**శృతికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించిన లక్ష్మణ్‌బాబు**
**చదువుకు ఎలాంటి ఆటంకం రానివ్వం.. ధైర్యంగా ముందుకు సాగు: కేటీఆర్**





పేదరికం కారణంగా ఉన్నత విద్యకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన విద్యార్థిని పెనుక శృతికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అండగా నిలిచారు. ఆమె విద్యాభ్యాసానికి భరోసా కల్పిస్తూ, తన ఆదేశాల మేరకు ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ద్వారా రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు.
ములుగు జిల్లా తాడ్వాయి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన పెనుక విశ్వనాథం కుమార్తె శృతి వ్యవసాయ కుటుంబంలో పేదరికాన్ని ఎదుర్కొంటూ చదువులో ముందుకు సాగుతోంది. కొడంగల్ అగ్రికల్చరల్ కాలేజీలో బీఎస్సీ కోర్సులో సీటు సాధించినప్పటికీ, కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఫీజులు చెల్లించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో తన చదువుకు సాయం చేయాలని ఆమె ఎక్స్ (ఆ) వేదికగా చేసిన విజ్ఞప్తికి కేటీఆర్ స్పందించారు.
కేటీఆర్ సూచన మేరకు లక్ష్మణ్‌బాబు శృతి కుటుంబాన్ని స్వయంగా కలిసి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం శృతితో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో తనలాగే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పేద విద్యార్థులకు సాయం చేయాలని ప్రోత్సహించారు.
ఈ సందర్భంగా శృతి తల్లిదండ్రులు తమ కుమార్తె చదువుకు అండగా నిలిచిన కేటీఆర్, లక్ష్మణ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల విద్యకు సహకారం అందించడం సామాజిక బాధ్యతలో భాగమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, తాడ్వాయి మండల అధ్యక్షుడు దండుగల మల్లయ్య, కాకులమర్రి ప్రదీప్‌రావు, తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్‌గౌడ్, తాడూరి రఘు, ఎండీ ఖాజా పాషా, కర్ర రవీందర్, పులుసం పురుషోత్తం, దన్నపునేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఎ ం డ ం గ ం న ం పురస్కరించుకుని అంబర్ నగర్‌లో మహిళలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. మంద భవాని జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయత, ఐక్యత, సంప్రదాయ వైభవాన్ని చాటిచెప్పేలా ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు. అంబర్ నగర్‌లో పండుగ సందడి నెలకొనగా, మహిళల ఆనందోత్సాహాలతో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది.
ఈ కార్యక్రమంలో మంద రాజేశ్వరి, రాజమణి, పావని, మంగ, రాజమణి, వేముల శ్వేత, లాలు, గాయత్రి, మమత, భాయ్, సుధారాణి, స్నేహిత, వేముల అశ్విత కలమ్మ లక్ష్మి కావ్య పారిజాత లలిత అనిత జయంతి శ్రావ్య స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## జై బజరంగ్దాల్ యూత్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా హోమం, అన్నదానం.. భక్తుల కోసం బంపర్ లక్కీ డ్రా!

బుజ్జినగర్ సవరల బస్తి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జై భజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరాహి కన్స్ట్రక్షన్స్ సాయి కృష్ణ గారి నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు హోమం కార్యక్రమం నిర్వహిస్తుండగా, భక్తుల కోసం ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఘనంగా చేపడుతున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.
భక్తుల కోసం బంపర్ లక్కీ డ్రా!
నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేకంగా బంపర్ లక్కీ డ్రా నిర్వహిస్తున్నారు. కేవలం ?100 టోకెన్ తీసుకున్న వారికి ( బూర్గమాన్ బైక్ ) గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నారు. లక్కీ డ్రాలో విజేతగా నిలిచిన వారికి ( బూర్గమాన్ బైక్ ) బహుమతిగా అందజేస్తారు.
భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్కీ డ్రాలో పాల్గొని తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.




## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్వాసా సందేశం




సికింద్రాబాద్, స్పిరిచ్యువల్ ఉమెన్ అవేకెనింగ్, ఒ సెల్ఫ్ అవేర్ నెస్ సంస్థ, – స్వాసా ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
మహిళల మానసిక ఆరోగ్యం విలాసం కాదు, అది చట్టపరమైన హక్కు అని స్వాసా, స్పష్టం చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం గౌరవంగా జీవించే హక్కులో మానసిక శ్రేయస్సు హక్కు కూడా ఉందని తెలిపారు. ప్రతి మహిళ తన కోసం సమయం కేటాయించుకోవాలని, ఒత్తిడిని దూరం చేసుకుని దైనందిన జీవితాన్ని ముందుకు సాగించాలని సూచించారు.
ఈ సందర్భంగా లిసైకాలజిస్ట్ డా. జ్యోతి రాజా, మాట్లాడుతూ ఒత్తిడి నిర్వహణ, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పై జీవితాన్ని వీలైనంత సరళంగా ఉంచుకోవాలని, సెల్ఫ్ కేర్ కోసం సమయం కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా,
స్వాసా డైరెక్టర్ డా. సౌమ్య బొమ్మకంటిలి ధ్యానంపై తన అనుభవాలను పంచుకున్నారు.

## చిన్న నర్సప్పను పరామర్శించిన పాలమూరు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్ష**



మహబూబ్‌నగర్‌లోని సుశ్రుత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నారాయణపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శ్రీ చిన్న నర్సప్పను శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ సంజీవ్ ముదిరాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్న నర్సప్ప ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకున్నారు.
చిన్న నర్సప్ప త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం గడపాలని సంజీవ్ ముదిరాజ్ ఆకాంక్షించారు. ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించి, అవసరమైన చికిత్సను అందించాలని వైద్యులకు సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బూరమోని చందు యాదవ్,వెంకటేష్, గోపాల్, వేపూరి యాది రెడ్డి, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు బొబ్బిలి విద్యార్థులు

అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో జరగనున్న అండర్-14,



అండర్-17 రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తైక్వాండో పోటీలకు బొబ్బిలికి చెందిన 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.గత నెల 30న విజయనగరంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి వీరు రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు.

**ఎంపికైన విద్యార్థులు:**

1. పి. జ్ఞాన దీపక్ (భాష్యం స్కూల్)
2. షేక్ అబ్దుల్లా (దివ్యన్ కాలేజీ )
3. కె. కుంతేష్ (నారాయణ)
4. బి. లతీక్ శ్రీరామ్ (నారాయణ)
5. జి. కిర్నేష్ (శ్రీ చైతన్య )
6. ఎం. తనేష్ (శ్రీ చైతన్య )
7. ఎం. నితీషా (శ్రీ చైతన్య )
8. జి. అభిషేక్ (అభ్యుదయ)
9. ఎం. ఓంకార్ ఈశ్వర్ (శ్రీ సుందర్య )
10. ఆర్. సృజన (శ్రీ చైతన్య)
11. ఆర్. శృతి (శ్రీ చైతన్య కార్పొరేట్ )
12. ఎం. శ్రీకర్ లు ఎంపికైనారు.

ఎంపికైన విద్యార్థులను బొబ్బిలి డీఎస్పీ ఆర్. గోవింద రావు అభినందించారు. ఈ విషయాన్ని సీనియర్ కోచ్ ఎం. సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచ్లు బి. సతీష్, యడ్ల ఉమా మహేష్, బి. సందీప్, బి. హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్ తెలంగాణ
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



సోమవారం అక్టోబర్ 12, 2026
www.trinetnews.com

# ఆవేశం తగ్గితే...ఆలోచన పెరుగుతుంది.

**అదుపు తప్పిన భావోద్వేగం..బూడిదయ్యే బంధాలు, భవిష్యత్తు**

కొడుకు తనకు నచ్చని అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు అన్న అక్కసుతోనో ఏమోగానీ "ఎలా పెంచారు నిన్ను మీ అమ్మ వాళ్లు? నువ్వు వచ్చిన దగ్గర నుండి నాశనం అయ్యాము మేము" అంటూ అరిచింది అత్తగారు. అప్పటికే చాలాసార్లు ఇలాంటి మాటలు విని, ఇక ఆపుకోలేక "ఏమైనా ఉంటే నన్ను అనండి. మా తల్లిదండ్రులను ఎందుకు అంటున్నారు?" అని అనేసింది కోడలు. "మా ఆవిడకే ఎదురు సమాధానం చెప్తావా? ఇదేనా నీ సంస్కారం?" అంటూ మామగారు కోడలు మీదికి చెయ్యెత్తారు. "నువ్వు ఎవరివి అసలు నా మీద చెయ్యెత్తడానికి? ఆ మాత్రం నేను తిరిగి కొట్టలేనా?" అంటూ కోడలు కూడా చేయెత్తింది. "నా ముందే మా నాన్నతో గౌరవం లేకుండా మాట్లాడుతావా? నీకు ఎంత ధైర్యం. నాకు నువ్వు అవసరమే లేదు ఇక" అంటూ ఆమెను ఇంట్లోంచి గెంటేసిన భర్త. పుట్టింటికి వెళ్ళిన భార్య అవమాన భారంతో ఆత్మహత్య ప్రయత్నం చేసింది. కూతురి ఆత్మహత్యకు భర్తే కారణం అంటూ ఆమె తల్లిదండ్రులు పోలీస్ కేసు పెట్టారు. ఇప్పుడు భర్త జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి. అసలు విషయం ఎక్కడ మొదలైంది? ఎక్కడిదాకా వెళ్ళింది? ఎలాగైనా ఎదుటివారిని దోషిగా నిలబెట్టే ప్రయత్నం, సందర్భం గెలవాలని తాపత్రయమే తప్ప అసలు ఏం చేస్తున్నాం అనే ఆలోచన ఎవరికి ఉంది? ఓ 4 లేక 5 గంటలు చేసే ప్రయాణం గురించి అయినా ఏ సమయానికి మొదలవ్వాలి, వెంట ఏమేం తీసుకెళ్లాలి, ఎలా వెళ్ళాలి, ఎక్కడ ఆగాలి, ఏ సమయానికి చేరుకోవాలి? అని ఒక పది నిమిషాలు అయినా ఆలోచిస్తాం కదా. అలాంటిది ఓ 60 లేదా 70 సంవత్సరాలు గడిపే జీవితం ఇది. ఓ పని చేసే ముందు కాస్తయినా ఆలోచన ఉండాలి కదా.మన ఆలోచన కన్నా ముందే మన




భావోద్వేగాలు పరిగెత్తినంత కాలం మనం ప్రశాంతంగా ఉండలేము మన చుట్టూ ఉన్న వాళ్ళని కూడా ప్రశాంతంగా ఉంచలేము.న్యూటన్ మూడవ గమన నియమం ప్రకారం "ప్రతీ చర్యకు దానికి సమానమైన మరియు వ్యతిరేకమైన ప్రతిచర్య ఉంటుంది." ఎదుటివారి మాట లేదా ప్రవర్తన వలన మనం కోపంతోనో, బాధతోనో స్పందించాల్సిన పరిస్థితి రావచ్చు. కానీ మన స్పందన ఎలా ఉంటుందో దానికి తగిన ప్రతిచర్య కూడా ఎదుటి వాళ్ల నుండి వస్తుంది కదా. మరి ఆ ప్రతిచర్యను కూడా ఎదుర్కోవాల్సింది మళ్లీ మనమే కదా. అందుకే జరిగిన సంఘటనలకు స్పందించే ముందు కాస్త ఆగి, ఆలోచిస్తే మంచిది.బంధుత్వాన్ని వదులుకోవడం ఎంతసేపు? నిమిషం చాలు. కానీ ఒకసారి మన మాట, ప్రవర్తనతో పోగొట్టుకున్న బంధాన్ని మళ్లీ తిరిగి పొందాలంటే చాలా సమయం పట్టొచ్చు, చాలా కష్టపడాల్సి రావచ్చు. కోపంలో ముందు వెనక ఆలోచించకుండా మాటలు అని, ఆ సందర్భంలో మనిషిని గెలవగలవేమో కానీ మనసుని మాత్రం గెలవలేవు.ఎదుటి మనిషి మాట లేదా ప్రవర్తన నీకు నచ్చలేదు అనుకుందాం. వెంటనే ఓ మాట అనేయకుండా ఒక్కసారి ఆగి ఆలోచించండి. "ఆ వ్యక్తి నిజంగా నీ మీద ద్వేషంతోనే అలా అన్నారా? నిన్ను రెచ్చగొట్టడానికి ఆ మాటలు మాట్లాడారా? అతను అన్న మాటలో ఎంతవరకు నిజం ఉంది? అతను గతంలోనూ మీతో ఇలాగే ప్రవర్తించారా? లేదా కోపంతో ఒక మాట నోరు జారారా? వాళ్లు నీ మంచిని కోరే వారేనా? ఎప్పుడైనా నీకోసం, నీ కష్ట సమయంలో తోడుగా నిలబడ్డారా? అతను అన్న మాటలు రేపు ఇంకొకరు అనకూడదు అంటే మన ప్రవర్తనలో ఏం మార్పు రావాలి?" అని కాస్త ఆలోచిస్తే వారి ప్రవర్తనకు మనం ఎలా స్పందించాలో మనకు అర్థమవుతుంది. ఎదుటివారు కోపంలో అనే మాటల తీవ్రత మన మెదడు వరకే ఆగాలి. మనసు దాకా రానివ్వకూడదు. వాళ్లు అరిచిన వెంటనే స్పందించనవసరం లేదు. కాస్త ఆగి ఆలోచించాక, మన నిర్ణయం సరైనది అనిపించాక, సరైన పద్ధతిలో సరైన సమాధానం ఇస్తే సరిపోతుంది. చివరిగా ఒక్క మాట: "ఎవరేమన్నా నిశ్శబ్దంగా భరించండి" అని అనట్లేదు కానీ "బదులుగా మనం స్పందించే ముందు, మన భావోద్వేగాలు అదుపులో ఉంటే బంధాలు నిలబడతాయి, భవిష్యత్తు ప్రశాంతంగా ఉంటుంది" అని చెప్పడం మాత్రమే నా ఉద్దేశం.

M. JAYA KRISHNA REDDY
M.S.(Counselling & Psychotherapy)
Motivational Speaker

# 'అగ్ని గవాక్షం' కవితా సంపుటి ఆవిష్కరణ



**హైదరాబాద్, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):**
హరీష్ కుమార్ శర్మ రచించిన 'అగ్ని గవాక్షం' కవితా సంపుటి ఆవిష్కరణ సభ ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాహితీ కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, సినీ గేయరచయిత మౌనశ్రీ మల్లిక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ప్రముఖ సాహితీవేత్త దాస్యం సేనాధిపతి సభకు అధ్యక్షత వహించారు. సాహితీవేత్త శైలజామిత్ర, రచయిత హరీష్ కుమార్ శర్మ అక్క, బావ అయిన త్రివేణి, రవీంద్ర తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రచయిత హరీష్ కుమార్ శర్మ తన కవితా సంపుటిని సభకు పరిచయం చేశారు.

# నైపుణ్యంతో కొలువుల బాట!

**సింగరేణి ఆర్జీ--1 నైపుణ్య శిక్షణ కేంద్రం నుంచి 112 మంది ఉద్యోగాలకు ఎంపిక**
**ఫాక్స్కాన్లో 87 మంది మహిళలకు అవకాశం**
**తొలి విడతలో బయలుదేరిన 55 మంది మహిళలు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:**
సింగరేణి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలనిస్తోంది. రామగుండం--1 ఏరియాలోని సింగరేణి జీవీటీసీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా తాజాగా 154 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. 127 మంది మహిళా అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా.. వీరిలో 87 మంది హైదరాబాద్లోని ఫాక్స్కాన్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపిక కాగా, మరో 27 మంది పురుష అభ్యర్థులు సోలార్ టెక్నిషియన్ ఇంటర్వ్యూలకు హాజరు కాగా.. వీరిలో 25 మంది సోలార్ టెక్నిషియన్లుగా ఉద్యోగాల్లో చేరనున్నారు. ఫాక్స్కాన్కు ఎంపికైన మహిళల్లో తొలి విడతగా 55 మంది ఆదివారం గోదావరిఖని నుంచి హైదరాబాద్కు బయలుదేరారు. శిక్షణ నుంచి ఉపాధి వరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఈ కేంద్రం స్థానిక యువతకు నైపుణ్య శిక్షణతోపాటు ఉద్యోగ అవకాశాలను అందిస్తోంది. గత రెండేళ్లలో 500 మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించింది. మార్కెట్ లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటోంది. మహిళలకు తయారీ రంగంలో అవకాశాలు ఫాక్స్కాన్ కంపెనీ ఆధ్వర్యంలో గత వారం జీవీటీసీ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో మహిళా అభ్యర్థులకు ప్రత్యేక ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహించారు. హైదరాబాద్లోని కంపెనీ తయారీ కేంద్రంలో ఆపిల్ ఇయర్పాడ్స్, ఎలక్ట్రానిక్ విడిభాగాల అసెంబ్లింగ్ విభాగాల్లో పనిచేసేందుకు 87 మంది మహిళలను ఎంపిక చేశారు. స్థానిక మహిళలకు పారిశ్రామిక రంగంలో లభించిన ఈ అవకాశాలు వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడనున్నాయి. సోలార్ టెక్నిషియన్ కోర్సులో శిక్షణ పొందిన 25 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆర్జీ--1 జీఎం డి. లలిత్ కుమార్ తెలిపారు. వీరు పది రోజుల్లో ఎల్ అండ్ ఎన్ కంపెనీలో ఉద్యోగాల్లో చేరనున్నట్లు పేర్కొన్నారు.
నైపుణ్యాలతో భవిష్యత్తుకు పునాది సింగరేణి ప్రభావిత ప్రాంతాల యువతకు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు సంస్థ కృషి చేస్తోందని జీఎం డి. లలిత్ కుమార్ అన్నారు. శిక్షణను ఉద్యోగ అవకాశాలతో అనుసంధానించడం ద్వారా యువత మెరుగైన భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో పనిచేస్తూ వృత్తిలో ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్వో టు జీఎం ఎస్.కె. చంద్రశేఖర్, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, టాస్క్ మేనేజర్ డాక్టర్ కౌసల్య, ఎల్ అండ్ ఎన్ డైరెక్టర్ కౌశల్, ఫాక్స్కాన్ హెచ్ఆర్ ప్రతినిధి శ్రీ ఆర్. శ్రీనివాస్, జీవీటీసీ మేనేజర్ మాధవరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగువారి జీవనాడి కూచిపూడి

**తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొలేటి దామోదర గుప్తా**

**హైదరాబాద్, అక్టోబర్ 11 (ట్రైనెట్ న్యూస్):**
కూచిపూడి తెలుగువారి జీవనాడి అని తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొలేటి దామోదర గుప్తా అన్నారు. ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యుడు, పద్మభూషణ్ వెంపటి చినసత్యం జయంతి సందర్భంగా గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో భాస్కర ఆడిటోరియంలో 'జయహో కూచిపూడి' పేరిట నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన కొలేటి దామోదర గుప్తా, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లయన్ డాక్టర్ రమణరావు గ్లోబల్ ఈవెంట్స్, జై జవాన్ జై కిసాన్ జై కళాకార్, ఏబీసీ ఫౌండేషన్ తదితర సంస్థల సహకారంతో సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ, వాటి పరిరక్షణకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలోనూ తల్లిదండ్రులు తమ పిల్లలను కూచిపూడి నాట్యంలో ప్రోత్సహించడం సంతోషకరమన్నారు.



*మిస్ ఇండియా జార్జియస్ టైటిల్ విన్నర్ అలిసియాను సన్మానిస్తున్న కోలేటి దామోదర గుప్త,లయన్ కె వి రమణారావు, దైవజ్ఞశర్మ తదితరులు...*



*జబర్దస్త్ ఫేమ్, హీరో నేహంత్ మోహన్ ను సన్మానిస్తున్న దామోదర్ గుప్తా, లయన్ కె వి రమణారావు, దైవజ్ఞశర్మ తదితరులు...*

మిస్ గార్జియస్ ఇండియా విజేత అలీసియా జోసెఫ్ మాట్లాడుతూ, సంప్రదాయ కళలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జబర్దస్త్ నటుడు జి. నేహంత్ మోహన్ పాల్గొన్నారు. సభకు ముందు నృత్య గురువులు దేవి శ్రుతి, ఆశ్రిత, సరోజ చంద్రలేఖ, ఎ. శ్రీదేవి, రేధి బిల్లకంటి శిష్యబృందాలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఎన్‌ఫోర్సబుల్ అధికారాలు కల్పించాలి: కల్వకుంట్ల కవిత

**కమిషన్లకు బలమైన అధికారాల కోసం రాజ్యాంగ సవరణ జరగాలి**
**ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేయాలి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:**
ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కేవలం సిఫారసులు చేసే అధికారాలే కాకుండా, తమ ఆదేశాలను అమలు చేయించగలిగే ఎన్‌ఫోర్సబుల్ అధికారాలు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ జరగాలని, ఈ దిశగా ఎమ్మెల్యేలు, ఎంపీలు పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్లతో పాటు మహిళా, మానవ హక్కుల, బాలల కమిషన్లు కూడా పూర్తిస్థాయి అధికారాలు లేకుండా పనిచేస్తున్నాయని కవిత అన్నారు. ఆయా కమిషన్లు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు సూచించడం మినహా, తమ నిర్ణయాలను అమలు చేయించే అధికారం లేకపోవడం వల్ల బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. కమిషన్లకు రాజకీయ నాయకుడు చైర్మన్‌గా ఉండాలా, రిటైర్డ్ న్యాయమూర్తి ఉండాలా అన్నదానికంటే, వాటికి ఎలాంటి అధికారాలు ఉన్నాయన్నదే ముఖ్యమని స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు అవసరం
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీలకు కలిపి ఒకే కమిషన్ ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం కాదని కవిత అభిప్రాయపడ్డారు. ఎస్సీల సమస్యలు, ఎస్టీల సమస్యలు భిన్నంగా ఉంటాయని, వాటిని ప్రత్యేకంగా పరిష్కరించేందుకు రెండు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు ఉండేవని గుర్తుచేశారు.
వివక్ష, దోపిడీ, అత్యాచారాలు, అణచివేత వంటి అనేక సమస్యలను ఎస్సీలు ఎదుర్కొంటున్నారని, ఎస్టీలకు సంబంధించిన సమస్యలు కూడా ప్రత్యేక దృష్టితో పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేస్తామని, అప్పటివరకు ఈ డిమాండ్ సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు ఉద్యోగులు కృషి చేయాలి
ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సమాజ సమస్యలపై చర్చించేందుకు సమావేశాలు నిర్వహించడం అభినందనీయమని కవిత అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చూస్తే స్వర్గంలో ఉన్న



అంబేద్కర్ సంతోషిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ విధులకే పరిమితం కాకుండా సమాజ అభ్యున్నతికి కూడా కొంత సమయం కేటాయించాలని అంబేద్కర్ పదేపదే కోరేవారని గుర్తుచేశారు. దేశంలో వేల సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ వర్గాలు అనేక రకాల అన్యాయాలు, అణచివేతలను ఎదుర్కొన్నాయని ఆమె అన్నారు. ముఖ్యంగా ఎస్సీలు కనీస మానవ హక్కులకు కూడా నోచుకోని పరిస్థితుల్లో జీవించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటం ద్వారా అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు లభించాయని తెలిపారు.
స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా వెట్టిచాకిరి, భూస్వాముల దోపిడీ, సామాజిక వివక్ష వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఈ నేపథ్యంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కమిషన్ల అవసరం ఏర్పడిందని వివరించారు.

**కమిషన్ల ఆదేశాలకు చట్టబద్ధమైన బలం ఉండాలి**
ప్రస్తుతం కమిషన్లు ఇచ్చే నివేదికలు, సిఫారసులను ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాల్సిన పరిస్థితి లేదని కవిత అన్నారు. నేరెళ్ల ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఇప్పటివరకు ఎస్సీ కమిషన్ నివేదిక ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు. ఒకవేళ నివేదిక వచ్చినా దాన్ని అమలు చేయాల్సిన తప్పనిసరి బాధ్యత ప్రభుత్వానికి లేకపోతే బాధితులకు ఎలా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు.
కమిషన్లకు అధికారాలు ఉంటే బాధితులకు సత్వర న్యాయం అందే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, సెబీ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలకు ఉన్న అధికారాలను ఉదాహరణగా పేర్కొంటూ, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా బలమైన అధికారాలు కల్పించాలని కోరారు.
కమిషన్ల నిర్ణయాలను కోర్టుల్లో సవాల్ చేసే అవకాశం ఉండటం, వాటి ఆదేశాల అమలుపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలు కూడా సమస్యల పరిష్కారాన్ని ప్రభావితం చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి దశాబ్దాలు గడిచినా అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణలో ఆశించిన మార్పులు రాకపోవడానికి కమిషన్లకు తగిన అధికారాలు లేకపోవడం కూడా ఒక కారణమని అన్నారు.

**రాజకీయ వ్యవస్థలోనూ బాధ్యతాయుతమైన నాయకత్వం అవసరం**
ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు రాజకీయ నాయకులను చైర్మన్లుగా నియమించకూడదన్న వాదనతో తాను ఏకీభవించనని కవిత అన్నారు. రాజకీయాలు హుందాగా, ప్రజల సమస్యలను అర్థం చేసుకునే విద్యావంతులు, బాధ్యతాయుతమైన వ్యక్తుల భాగస్వామ్యంతో సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు స్పందించి, వారి బాధను అర్థం చేసుకోగలిగే నాయకత్వం అవసరమని చెప్పారు. అన్ని రంగాల్లో ఉన్నట్లుగానే రాజకీయాల్లోనూ కొంతమంది చెడ్డవాళ్లు ఉండవచ్చని, అందువల్ల మొత్తం వ్యవస్థను తప్పుపట్టడం సరికాదని అన్నారు. కమిషన్లలో వివిధ రంగాలకు చెందిన నిపుణులతో పాటు ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై అవగాహన ఉన్నవారికి ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు.

**అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలి**
దేశంలో మానవ హక్కుల పరిరక్షణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని కవిత అన్నారు. వ్యాపార రంగంలో బలమైన సంస్థలకు ఉన్న అవకాశాలతో పోలిస్తే, దళిత పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకునే క్రమంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.
ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణతో పాటు అన్ని కమిషన్లకు సమర్థవంతమైన అధికారాలు కల్పించేందుకు సమిష్టిగా పోరాటం చేయాలని కవిత పిలుపునిచ్చారు. రాజ్యాంగ సవరణ ద్వారా కమిషన్ల అధికారాలను బలోపేతం చేయాలని, అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# పండుగలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని, ఇవి మన సాంప్రదాయాలను గుర్తు చేస్తాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.




**హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్,11.**
పండుగలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని, ఇవి మన సాంప్రదాయాలను గుర్తు చేస్తాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి బన్సీలాల్ పేట డివిజన్ లోని ఐ డి హెచ్ కాలనీలో గల అవర్ లేడీ ఆఫ్ హెల్త్ చాపెల్ చర్చిలో నిర్వహించిన ఫీస్ట్ ఫెస్టివల్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 నుండి 10 వ తేదీ వరకు ఈ ఫెస్టివల్ ను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. చివరి రోజున మేరీమాత ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మనకు పండుగలు అనేకం ఉన్నా క్రిస్మస్ మాత్రం ప్రతి సంవత్సరం డిసెంబర్ 25 న ప్రపంచ వ్యాప్తంగా నెలరోజుల పాటు జరుపుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. క్రైస్తవులు ప్రతి ఆదివారం చర్చికి వెళ్ళి ప్రార్ధనలు చేయడం, చర్చిలో ఫాదర్ చెప్పే సూక్తులు ఎంతో శ్రద్ధగా వినడం జరుగుతుందని అన్నారు. దీంతో భక్తిభావం, క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాదర్ ప్రతాప్, పాదర్ నవీన్ కుమార్, అధ్యక్షుడు జోసఫ్ సన్నీ, ప్రధాన కార్యదర్శి పాదర్ రాజు, ఉపాధ్యక్షుడు శశిరాజ్, ఆంథోని, ప్రాన్సిస్ జేవియర్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు కొత్తూరు వెంకట్, గజ్జెల శ్రీనివాస్, వెంకటరమణ, సురేష్, వినోద్, ప్రేమ్ కుమార్, కుమార్ యాదవ్, దేశపాక శ్రీనివాస్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



సోమవారం అక్టోబర్ 12, 2026
www.trinetnews.com

# రవీంద్రభారతిలో సందడిగా అటుకుల బతుకమ్మ వేడుకలు









**రెండో రోజు ఆడిపాడిన మహిళలు, దివ్యాంగులు, చిన్నారులు**

**హైదరాబాద్, అక్టోబర్ 11 (త్రైనెట్ న్యూస్):**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు రెండో రోజు ఆదివారం రవీంద్రభారతిలో సందడిగా సాగాయి. అటుకుల బతుకమ్మ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడి ఆడిపాడారు.

జాతీయ అవార్డు గ్రహీత పద్మావతి నేతృత్వంలోని దివ్యాంగుల బృందం ఉత్సాహంగా పాల్గొంది. అలేఖ్య సంస్థ ఆధ్వర్యంలో సుమారు వంద మంది మహిళలు, విద్యార్థులు, చిన్నారులు బతుకమ్మ పాటలు, నృత్యాలతో సందడి చేశారు. మహిళలు, దివ్యాంగులు, కళాకారుల భాగస్వామ్యం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని కార్యక్రమ ప్రతినిధులు పేర్కొన్నారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ప్రేమిస్తూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెబుతుందన్నారు.

కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సహాయ సంచాలకులు పి. నర్సింహులు, పరిపాలన అధికారి డాక్టర్ పి. విజయకుమార్, సూపరింటెండెంట్ జె. శ్రీనివాస్, హేమలత, సాంస్కృతిక సలహా మండలి సభ్యులు ముచర్ల దినకర్, పల్లె నర్సింహా, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మనసును వినాలి.. మార్పును తేవాలి!

**-తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. మోతుకూరి రాంచందర్**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 11:**

మానసిక ఆరోగ్య పరిరక్షణకు బాధలో ఉన్నవారి మాటలను శ్రద్ధగా వినడం, వారి అనుభవాలను అర్థం చేసుకోవడం, అవసరమైన సహాయం అందించడం ఎంతో ముఖ్యమని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. మోతుకూరి రాంచందర్ పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ (టీపీఏ) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఆధ్వర్యంలో నారాయణగూడలోని సత్యనారాయణ రెడ్డి భవన్లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీఏ రాష్ట్ర అధ్యక్షులు, డా. మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య సమస్యలను అనుభవించిన వ్యక్తుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, వారి అనుభవాల ఆధారంగా సేవలు, చికిత్సా విధానాలు, విధానపరమైన నిర్ణయాల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడి, మార్కులపై ఆందోళన, కుటుంబ అంచనాలు, ఉద్యోగ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సంబంధాలు మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల మార్కులకే కాకుండా వారి భావోద్వేగ ఆరోగ్యానికీ ప్రాధాన్యం ఇవ్వాలని, పాఠశాలలు,




కళాశాలల్లో కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తరించాలని కోరారు. .గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలని, జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం, టెలి-మానస్ వంటి సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మానసిక సహాయం అవసరమైనవారు టెలి-మానస్ ఉచిత సహాయవాణి 14416 ను సంప్రదించవచ్చని చెప్పారు.

కార్యక్రమంలో టీపీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. సుధాకర్, రాష్ట్ర కోశాధికారి డా. శ్రీపూజ, ఉపాధ్యక్షులు అలియా పర్వీన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాజు ఆచార్య, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సునయన, రాష్ట్ర నాయకులు ప్రశాంతి, అన్నత్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రణయ్ మీసాల, దేదీప్య, రోజా, పాల్గొన్నారు.

# లలిత కళా తోరణంలో అటుకుల బతుకమ్మ వేడుకలు








**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్**

అక్టోబర్ 11: తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లలిత కళా తోరణంలో అక్టోబర్ 11, 2026న అటుకుల బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, పుష్ప సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన పుష్ప పండుగ అయిన బతుకమ్మ విశిష్టతను ఈ వేడుకలు చాటిచెప్పాయి. బతుకమ్మ తెలంగాణ సమృద్ధమైన సాంస్కృతిక సంప్రదాయాలకు, మహిళా శక్తికి, ప్రజలకు--ప్రకృతికి మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది.

ఈ సందర్భంగా తెలంగాణ సంప్రదాయ కళారూపాలను ప్రతిబింబించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాకారులు ప్రదర్శించిన మనోహరమైన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. నృత్యంలోని హావభావాలు, సొగసైన కదలికలు భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించాయి. అదేవిధంగా సంప్రదాయ డప్పుల ప్రదర్శనలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని, పండుగ శోభను తీసుకొచ్చాయి. అటుకుల బతుకమ్మ వేడుకలు తెలంగాణకు చెందిన స్థానిక సంప్రదాయాలు, జానపద కళలు, శాస్త్రీయ నృత్యాలు మరియు సాంస్కృతిక గుర్తింపును ప్రోత్సహించేందుకు ఒక వేదికగా నిలిచాయి. ఇటువంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర సమృద్ధమైన అమూర్త సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం, ప్రోత్సహించడం, అలాగే తెలంగాణ వైభవమైన పండుగలను పర్యాటకులు, ప్రజలకు పరిచయం చేయడం తెలంగాణ పర్యాటక శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

# ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురుచూపులు



**సర్వేలో తప్పుగా నమోదు చేశారని బాధిత కుటుంబం ఆవేదన**

**ఎల్3 నుంచి ఎల్1లోకి పేరు మార్చి ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి**

**హైదరాబాద్, అక్టోబర్ 11 (త్రైనెట్ న్యూస్):**

సొంత ఇల్లు లేకపోయినా సర్వే రికార్డుల్లో ఇంటి యజమానిగా నమోదు చేయడంతో ఇందిరమ్మ ఇల్లు పథకానికి దూరమవుతున్నామని చారకొండ మండలం జేపల్లి గ్రామానికి చెందిన మల్లెపాకుల పద్మ, ఆమె భర్త సైదులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వాస్తవ పరిస్థితిని పరిశీలించి, రికార్డుల్లో వివరాలను సరిచేసి ఇల్లు మంజూరు చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆయన ఇద్దరు తమ్ముళ్లు కొన్నేళ్ల క్రితం తమ సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తాను ఇల్లు నిర్మించుకోలేక తమ్ముళ్ల ఇంటి వద్ద తాత్కాలికంగా ఉంటున్నట్లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో తమ్ముళ్ల ఇంటి ముందు తమ ఫొటో తీయవద్దని చెప్పినప్పటికీ, సర్వే సిబ్బంది ఫొటో తీసి తమను ఎల్3 జాబితాలో ఇంటి యజమానులుగా నమోదు చేశారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో తమ పేరు ఎల్3 జాబితాలో ఉండటంతో అనర్హులుగా చూపుతున్నారని పద్మ పేర్కొన్నారు. తమ్ముళ్ల ఇంటిపై తమకు యాజమాన్య హక్కు లేదని అధికారులకు వివరించినా సమస్య పరిష్కారం కావడం లేదని వాపోయారు.

**కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పరిష్కారం కాలేదు**

ఈ విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని పద్మ తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఇంటి యాజమాన్య వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

"మాకు సొంత ఇల్లు లేకపోయినా ఉన్నట్లు నమోదు చేయడంతో పథకానికి దూరమవుతున్నాం. రికార్డుల్లో జరిగిన తప్పిదంతో మేమెందుకు నష్టపోవాలి?" అని బాధిత దంపతులు ప్రశ్నించారు.

సంబంధిత అధికారులు తమ ఫిర్యాదుపై స్పందించి, సర్వేలో నమోదైన వివరాలను పునఃపరిశీలించాలని కోరారు. ఎల్3లో ఉన్న తమ పేరును ఎల్1 జాబితాలో చేర్చి, అర్హత మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని పద్మ, సైదులు విజ్ఞప్తి చేశారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136